



జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులు దరి చేరవు

నవతెలంగాణ కొండపాక

తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని కొండపాక ఆయుర్వేద వైద్యాధికారిని డాక్టర్ రజిని అన్నారు. కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాల లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సీజన్ లో వస్తున్న కండ్ల కలక మలేరియా, డెంగీ వ్యాపించకుండా ఉండడం కోసం జాగ్రత్తలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మర్పడగలో ఉన్నత పాఠశాలలోని 172 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు డాక్టర్ వివరించారు. గ్రామస్తులతో పాటు పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. మండలంలోని జప్తి నాచారం, వెలికట్ట, సిరసనగండ్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కొండపాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మర్పడగ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శివ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలతో కూడిన పత్రాలను అందజేశారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే..

ఉద్యమం ఉధృతం









- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.మల్లేశం

నవతెలంగాణ వెల్దుర్తి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ మల్లేశం డిమాండ్ హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మెలో భాగంగా ఏ మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. పనిని గుర్తించి భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం 19 వేల వేతనాన్ని అమలు చేయాలన్నారు. గతంలో రద్దు చేసిన పాత కేటగిరీలను పునరుద్ధరించాలన్నారు. జీవో నెంబర్ 510 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. కార్మికులను అసిస్టెంట్ కార్యదర్శిగా నియమించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను విడుదల చేయాలన్నారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాజీవ్ రహదారిపై గ్రామ పంచాయతీ కార్మికుల రాస్తారోకో

నవ తెలంగాణ కొండపాక

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 33 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో సోమవారం కొండపాక మండల పరిధిలోని రవీంద్రనగర్ ఎక్స్ రోడ్డు వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య కార్మికుల ఆందోళనకు సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడుతూ కనీస వేతనం రూ.26, వేలు ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. 33 రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకునిరేతి నట్లు వ్యవహరిస్తున్నదన్నారు. రాస్తారోకో సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్యలపై చర్చించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. 50 జీవోను సవరణచేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పద్ధతిని కొనసాగిస్తూ పనిచేస్తున్న కార్మికులందరికి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి, 60జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు.కార్మికులు మరణిస్తే ప్రమాద బీమా రూ.10 లక్షల ఇవ్వాలని,సాధారణ భీమా ఐదు లక్షలు అమలు చేయాలని,దహన సంస్కరణల కింద రూ.30వేలు ఇవ్వాలన్నారు.అధికారుల మేప్పు కోసం కొంత మంది ఉద్యోగులు,కార్మికులు పని చేస్తున్నారని వారికి గుణపాఠం చెప్పవలసి వస్తుందన్నారు.మీ పోరాటాలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తటోజు రవీంద్ర చారి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పశువుల యాదగిరి పంచాయతీ కార్మికులు జాలిగామా ప్రభాకర్, ఆరుట్ల నర్సింలు,నారాయణ, పోశయ్య, బోగిసాయికుమార్, కొమ్మునర్సింలు, అమ్మత్ నరసయ్య రాజు రవి కనకయ్య రమణాచారి, గోపాల్, ముడిగేఆంజనేయులు, దున్న మణెమ్మ, చిలుములబాగ్యలక్ష్మి, నీరటి కల జలగామ లక్ష్మి నరసవ్వ పుష్ప మల్లవ్వ బూదెమ్మ రజిత పల్లెకనకవ్వ, తలపాకలక్ష్మి, వెంకటమ్మ, ఎల్లమ్మ, వజ్రమ్మ, భోగిభాగ్యమ్మ, లచ్చవ్వ లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 33 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చొప్పరి రవికుమార్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం రంగాధాంపల్లి చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులలో మెజార్టీగా ఉండే దళిత, నిమ్న వర్గాలకు చెందిన వారిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. అందుకే ప్రభుత్వం సమ్మెను పట్టించుకోవడంలేదని వాపోయారు. కార్మికుల అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను పరిష్కారం దిశగా తీసుకువెళ్లాలని లేదంటే గ్రామాల్లో అత్యవసర సేవలను కూడా బందు చేసి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ రూరల్, నంగునూరు, తొగుట, చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాలకు చెందిన అధ్యక్షులు యాదగిరి, మల్లయ్య, రాజనర్సు, రాజమౌళి, శంకరయ్య ,సంపత్, దేవులపల్లి నరసవ్వ, ఇప్పల శంకర్, కనకవ్వ, యదవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

నవ తెలంగాణ- గజ్వేల్

గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె 34వ రోజుకు చేరుకుంది. సోమవారం గజ్వేల్ ఐఓసీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటచారి సంఘీభావం తెలిపారు. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2023 జనాభా ప్రాతిపదికన, పెరిగిన గ్రామ పంచాయతీల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. తాత్కాలిక ప్రాతి పదికన పని చేస్తున్న కార్మికులను పర్మినెంటు చేయాలని గ్రామ పంచాయతీలలో అమలు చేస్తున్న 'మల్టీ పర్పస్ వర్కర్స్ సిస్టం'ను ఉపసంహరించుకోవాలని సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని కోరారు. కార్మికులు. ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, జాతీయ సెలవులు, పండుగ సెలవులు లాంటి చట్టబద్ధ హక్కుల కల్పన, విధి నిర్వహణలో మరణించిన వారికి రూ.10 లక్షల నష్ట పరిహారం కూడా వారి డిమాండ్లలో ఉన్నాయి. అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500మంది జనాభా ఉన్న గిరిజన తండాలు, గూడేలలో కూడా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతి 500 మంది జనాభాకు ఒకరు చొప్పున గ్రామ పంచాయతీ సిబ్బందిని నియమిస్తే రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల గ్రామీణ జనాభాకు ఒక లక్షా ఇరవై ఐదు వేల మంది సిబ్బందిని నియమించవలసి ఉంటుందన్నారు. కానీ ఇప్పటికీ 60 వేల మంది కార్మికులతో మాత్రమే పనులు చేస్తున్నారన్నారు.

సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం రద్దు కావాలి

నవతెలంగాణ-బెజ్జంకి

గత నెల రోజులుగా తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించలేని ప్రభుత్వం వెంటనే రద్దు కావాలని మండలంలోని పంచాయతీ కార్మికులు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్మికులు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద ప్రధాన రోడ్డుపై బైఠాయించి సుమారు గంటపాటు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. పంచాయతీ కార్మికుల ధర్నాను బీఎస్పీ నాయకులు సందర్శించి రోడ్డుపై బైఠాయించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ కార్మికుల హక్కులను కాలరాస్తు పారిశుధ్య కార్మికులపై ప్రతాపం చూపడం తగదన్నారు.

గత నెలరోజులుగా పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేతగానితనమేనని.. వేంటనే ప్రభుత్వాన్ని రద్దు చేసుకోవాలన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు పారిశుధ్య కార్మికులతో చాకిరి చేయించుకుని తీర సమయానికి వారివైపు కన్నెత్తి చూడడం లేదని..పంచాయతీ కార్మికుల్లో అత్యధికంగా బడుగుబలహీన వర్గాలకు చెందినవారే ఉండడంతోనే సమస్యల పరిష్కారంలో వివక్ష చూపుతున్నారని..స్థానిక ప్రజాప్రతినిధులు వేంటనే రాజీనామాలు చేయాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు.వివక్ష చూపుతున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి రానున్న ఎన్నికల్లో పంచాయతీ కార్మికులు బీఎస్పీ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేల కృషి చేయాలని..బహుజన రాజ్యంలో పంచాయతీ కార్మికులకు పెద్దపీట వేస్తుందని శ్రీనివాస్ సూచించారు. బీఎస్పీ నాయకుడు ఎగొల్లపు వెంకన్న గౌడ్,పంచాయతీ కార్మికుల మండల కమిటీ గౌరవాధ్యక్షుడు బోనగిరి లక్ష్మన్,మండలాధ్యక్షుడు కొంకటి అశోక్,ఉపాధ్యక్షులు మిట్టపల్లి లక్ష్మన్,బోనగిరి లచ్చవ్వ ప్రధాన కార్యదర్శి కొరేపు శివ, మండలంలోని పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



- ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజన అభివృద్ధికి ఖర్చు చేయాలి
- కలెక్టరేట్‌ను ముట్టడించిన గిరిజనులు

నవతెలంగాణ - మెదక్

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయడంతో పాటు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజనులు సోమవారం మెదక్ కలెక్టరేట్‌ను ముట్టడించారు. పోలీసులు ప్రధాన ద్వారం వద్ద అడ్డుకొని కేవలం ఐదుగురు మాత్రమే లోనికి వెళ్లి వినతిపత్రం సమర్పించాలని సూచించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు 200 మంది గిరిజనులు ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం గిరిజనులు ఒక్కసారిగా గేట్లను తీసుకొని పోలీసులను పక్కకు జరిపి కలెక్టరేట్‌లోనికి పరుగులు తీశారు. పోలీసుల సంఖ్య తక్కువగా ఉండటంతో చేసేది లేక చేతులెత్తేశారు. స్వయంగా కలెక్టర్ వచ్చి వినతిపత్రం స్వీకరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ మాట్లాడుతూ ఎస్టీ ఆదివాసులు, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పూర్తి స్థాయిలో పట్టాలు ఇవ్వాలన్నారు. ఎస్టీల కోసం ఏర్పాటుచేసిన సబ్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలన్నారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలుగా ఏర్పడిన తండాల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలన్నారు. రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలన్నారు. ఎస్టీల జాబితాలో 11 బిసి కులాలను చేర్చాలన్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీను నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్, నాయకులు రాజాసింగ్, గోపాల్, రాంజా, మంగ్య నాయక్, కిషన్, సుధాకర్, అశోక్, స్వామి నాయక్, రంజిత్, లక్ష్య నాయక్, బాలు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

భేల్ ఎన్నికల్లో చుక్క గుర్తుకే ఓటేయండి



- సౌకర్యాలను, హక్కులను తాకట్టు పెట్టిన సంఘాలను ఓడించండి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్(బీహెచ్ఈఎల్) కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కంపెనీ మెయిన్ గేట్ వద్ద సోమవారం సీఐటీయూ ఎన్నికల గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీహెచ్ఎల్ యూనియన్ అడ్వైజర్ మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షించాలంటే, ప్రయివేటు కావొద్దనుకుంటే, కార్మికుల సమస్యలు, హక్కులు సాధించబడాలంటే సీఐటీయూనే గెలిపించాలని.. చుక్క గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు చేయడంతో పాటు.. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం దివాలా తీస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటుకరనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం చేసిన సంఘం సీఐటీయూనే అని అన్నారు. బీహెచ్ఈఎల్ కార్మికుల హక్కులు, సౌకర్యాలు పోవడానికి అధికారంలో ఉన్న యూనియనే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న సంఘం ఏనాడు కూడా కార్మికులకు విషయం చెప్పలేదని, కార్మికులను చైతన్యం చేయలేదన్నారు, అధికార సంఘం, మేనేజ్మెంట్ తొత్తుగా వ్యవహరిం చిందని, మేనేజ్మెంట్ చెప్పినట్టుగా వింటుందన్నారు. ప్రతిపక్ష యూనియన్ కూడా.. ఏరోజు నిలదీసిన చరిత్ర లేదన్నారు. కార్మికుల పెన్షన్ కోసం నిరంతరం పోరాడిన సంఘం సీఐటీయూ మాత్రమే అని అన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్యలు మాట్లాడుతూ.. బిహెచ్ఎల్ సమస్యలకు నిలయంగా మారిందని, వీటి పరిష్కారం కోసం సీఐటీయూను గెలిపించాలని కోరారు. సీఐటీయూ ఉన్న చోట మాత్రమే పోరాటాలు ఉన్నాయని, ప్రభుత్వ రంగం కాపాడామని, సీఐటీయూను గెలిపిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అందుకే సీఐటీయూను బలపరచాలని, గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పెంటయ్య, రమేష్, శ్రీనివాసు, నరసింహ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

యుద్ధనౌకకు కన్నీటి నివాళి







నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి సోమవారం నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఆయన అతివాద వామపక్షవాదిగా కొనసాగారు. ఆయన చివరి దశలో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చారన్నారు.అటు వామపక్ష ఉద్యమం కానీ ఇటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కానీ ఆయన పాటలతో ఉధ్రుతలూగిందని తెలిపారు. 1971లో విడుదలైన తన పాటల ఆల్బమ్ పేరుగద్దర్ ఆ పేరునే ఆయన చివరిదాకా కొనసాగించారు. ఆయన లేని లోటు తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు వారి ఆత్మ శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, అక్కన్నపేట గ్రామ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, అక్కన్నపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవనూరు రాజు, పంగ రాకేష్, చిట్యాల కొమురయ్య సూరం సమ్మిరెడ్డి కందుల వెంకట్ రెడ్డి, తరిగెపుల సాయిలు, రాజు, తిరుపతయ్య, గంగారపు కొమురయ్య, మొగిలి, జాగిరి శ్రీనివాస్, మిట్టపల్లి వెంకటయ్య, పరశురాములు, ఎల్లయ్యా,నక్క బాలయ్య, ఎల్ వెంకటయ్య, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబెద్కర్ చౌరస్తా లో సోమవారం నింగికెగసిన ప్రజాయుద్ధ నౌక గద్దరన్నకు నివాళ్ళు అర్పించారు. ఆయన చిత్రపటానికి పులా మాల వేసి జోహర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కరుణాకర్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మునీర్ బిఆర్ఎస్ నాయకులు బుద్ధ సత్యం, మహేశ్ ,కాంగ్రెస్ నాయకుడు బంగ్ల శ్రీనివాస్ రెడ్డి, దళిత సంఘం నాయకుడు మరాటి కృష్ణమూర్తి ,రజక సంఘం గౌరవాధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షులు, యాదగిరి , శ్రీనివాస్, రాజశేఖర్ ఎడపల్లి వెంకటయ్య, కోశాధికారి బాల్ నర్సయ్య నాయకులు, నర్సింలు , కనకయ్య జూపల్లి భాస్కర్ హనుమాండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తన గళంతో ప్రజల్ని ఉద్యమాలవైపు నడిపించి చైతన్య పరిచిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని మహాబోధి పాఠశాలలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. తన ప్రగా ఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట యాదవరెడ్డి, శంకర్, తదితరలు ఉన్నారు.

భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలో భూ సమస్యలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే వారి సమ్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కొండాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించగా.. జయరాజు హాజరై మాట్లాడారు. మండలానికి చెందిన ప్రజలు భూ సమస్యల పరిష్కారానికి మీ సేవా కార్యాలయాలు చుట్టూ తిరిగినా, ధరణి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే సంబంధిత భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే పంచాయతీ కార్మికులు గత నెల రోజుల నుంచి చేస్తున్నా.. ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఇది సరికాదని.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాల న్నారు. అవకాశమున్నవారిని పర్మనెంట్ చేయాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామాల్లోని ప్రతీ దళితుడికి రూ.10లక్షల సాయం అందించాలన్నారు. లేని యెడల దళితులం దరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, మండల కార్యదర్శి కే రాజయ్య, మండల కమిటీ సభ్యులు రామచందర్, బాబురావు, ఆసిఫ్ అలీ, వెంకయ్య కమిటీ సభ్యులు వెంకయ్య, అంజయ్య,శీను, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం గుర్తించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కష్టపురం లక్ష్మణ్



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కష్టపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మూడవరోజు సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సెకండ్ ఏఎన్ఎంలతో కలిసి ధర్నా చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. జిల్లా మెడికల్ ఆఫీసర్ కాశీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ మాట్లాడారు సెకండ్ ఏఎన్ఎంలు గత పదిహేను సంవత్సరాలగ పి హెచ్ సిలలో పని చేస్తున్నరాని, కారోనా కష్టకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని పని చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం పరీక్షలు రాసి పాస్ అవ్వాలని నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇన్ని సంవత్సరాలు పని చేసిన వీరు ఎటు వెళ్లాలని, వెంటనే నోటిఫికేషన్ రద్దు చేసి వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా కూడా పని చేయాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. ఇరవై నాలుగు గంటలు ఆన్లైన్ ఆఫ్ లైన్ పని చేస్తున్నారని తెలిపారు. ఇరవై నాలుగు గంటలు పని చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఫోన్ చూసి చూసి కంటి సమస్యలు వస్తున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను ఔట్సోర్సింగు కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని తెలిపారు. సెకండ్ ఏఎన్ఎమ్‌లను పర్మినెంట్ చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి ఏ ఎన్ ఎమ్ నాయకులు హామీద ధనలక్ష్మి స్వప్న బాలమని.సరిత వనజ బాబామ్మ బలనర్సావ్వ జన్సీలక్ష్మీ నాగలక్ష్మి భాగ్యలక్ష్మి ఇందిర, భారతీ సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మెదక్ కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ - మెదక్

ప్రజావాణికి వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 45 అర్జీలు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ తెలుసుకున్నారు. ఉపాధి, ఫించన్లు, దళిత బంధు, రెండు పడక గదుల ఇళ్ల మంజూరు వంటి పలు సమస్యల పై వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్: బాధితేలతే ప్రజావాణికి వచ్చి సమర్పించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక అన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 30 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏఒ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌పై హత్యాయత్నం

- కత్తితో దాడిచేసిన ఇద్దరు వ్యక్తులు
- మెదక్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

నవతెలంగాణ - మెదక్

కౌన్సిలర్‌పై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడిచేసి హత్యయత్నానికి పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణం 17వ వార్డు దాయార వీధికి చెందిన కౌన్సిలర్ ముష్టపురం రాజలింగం ఉదయం వాకింగ్‌కు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన రాజ్‌కుమార్ కత్తితో అతనిపై దాడి చేశాడు. విద్యాసాగర్ అనే వక్తి కట్టేతో దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. గాయాలపాలైన కౌన్సిలర్ స్థానికుల సహకారంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు తెలిపారు. ఈ విషయమై మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తనపై హత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రాజలింగం కోరారు.

ఓటాబందీ ఇసాదారులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

50, 60 ఏండ్లుగా గ్రామ సేవకులుగా విధులు నిర్వహించిన తమను గుర్తించకుండా.. అసలు దారులనే గ్రామ సేవకులుగా ప్రభుత్వం గుర్తించడం సరికాదని ఓటాబంది ఇసాదారులైన గ్రామ సేవకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ 81ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ ఇన్‌ఛార్జీ తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తాత, ముత్తాతల నాటి నుంచి గ్రామంలో ఒక్కరి పేరా అసలుదారుగా ఉన్నప్పటికీ సమన్వయంతో అందరం ఓటాబందీగా విధులు నిర్వహిస్తున్నామ న్నారు. కాగా ఇసాదారులకు అన్యాయం చేయడానికి తీసుకువచ్చిన 81 జీవోను తక్షణమే వెనుకకు తీసుకోవాలన్నారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధతం చేసి ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఒక్క అసలుదారుడికి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తిస్తే.. మిగతా 10 కుటుంబాలకు అన్యాయం జరుగుతుందనేది ప్రభుత్వం గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిప్యూటీ ఇన్చార్జి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, నర్సింలు, కిష్టయ్య, ఎల్లయ్య, రవికుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

యువత వారి కాళ్ళ మీద నిలబడేలా స్వయం ఉపాధి దిశగా కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సూచించారు. మండలంలోని చిట్కుల్ గ్రామ పరిధిలో గల నాగార్జున కాలనీలో రాఘవేంద్ర అనే వ్యక్తికి ఉపాధి పొందేం దుకు ఐరన్ బాక్స్‌తోపాటు ఇతర సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన దుకాణాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ తమ కాళ్ళపై నిలబడేలా స్వయం ఉపాధి దిశగా ముందుకు కదలాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి తోడుగా తాను కూడా సాయం చేసి.. వారి పురోభివృద్ధికి తోడ్పడు తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, మురళీ, శ్రీనివాస్,విష్ణు, ఆశ్రఫ్, శ్రీను, ఎస్.ఎం.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి 2
నవతెలంగాణ
మంగళవారం 08 ఆగస్టు 2023

గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఈనెల పదిలోపు దరఖాస్తు చేసుకోవాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గృహలక్ష్మి పథకం వివరాలు మీడియాకు వెల్లడించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం ద్వారా లబ్దిదారులకు లబ్ది చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. సొంత స్థలం ఉండి గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్దిదారులందరూ ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గృహలక్ష్మి అమలులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకతతో లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

కేతకీలో కర్ణాటక ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ-ఝరాసంగం

శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో కర్ణాటక ఎమ్మెల్సీ భీం రావు పాటిల్, మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్ పాటిల్‌లు కుటుంబ సమేతంగా సోమవారం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.ఆలయంలోని స్వామి వారికి వారిచే అభిషేక కార్యక్రమాలను చేయించారు. అనంతరం శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తన్వీర్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా మహమ్మద్ తన్వీర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా జహీరాబాద్ రావడంతో.. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన స్వగృహానికి చేరుకొని పూలమాలలు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇంత గొప్ప పదవి తన్వీర్‌కి ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి సతీష్, నామ రవికిరణ్, తాజుద్దీన్, షబ్బీర్, నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మూతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌ని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని గచ్చిబౌలిలోని తన కార్యాలయంలో కార్పొరేటర్ పుష్ప కలిసి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రామచంద్రాపురం డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరినట్టు తెలిపారు. దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు.

వలస కూలీల పిల్లలు బడిలోకి..



నవతెలంగాణ-మునిపల్లి

బడికి దూరమైన వలస కూలీల పిల్లలను గుర్తించి బడిలో చేర్పించినట్టు మల్లారెడ్డిపేట ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. జీవనోపాధి నిమిత్తమై గ్రామానికి వలస వచ్చిన కుటుంబంలో బడీడు గల పిల్లలను గుర్తించి వాళ్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడిలో చేర్పించి, వారికి పలకలు పుస్తకాలు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఎరువులు వేసే పరికరం గురించి అవగాహన



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్త సరిత ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు వేసే పరికరం గురించి క్షేత్ర స్థాయి అవగానహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎరువులు వేసే పరికరం గురించి రైతులకు వివరించి.. ఈ పద్దతిలో ఉపయోగాలపై అవగాహన కల్పించారు. యంత్రం ద్వారా కావాల్సిన మోతాదులో ఎరువులు వేయటంతో పాటు, తొందరగా మొక్కకు అందించవచ్చు అన్నారు. కూలీల ఖర్చు కూడా తగ్గించ వచ్చు అని తెలిపారు. ఈ పరికరాన్ని వ్యవసాయ ఇంజినీరింగ్ కలశాల కంది వారు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదాగౌడ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కనసాన్పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు పంపిణీ



నవతెలంగాణ-అమీన్‌పూర్

తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం, నరేంద్ర కాలనీ సీత లేఔట్, బీరంగూడలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి సోమవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని కాలనీల్లో చెట్లు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, చంద్రకళ గోపాల్, ఎడ్ల రమేష్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు తహసీల్దారుగా భాస్కర్



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తహసిల్దార్‌ల బదిలీలలో భాగంగా పటాన్ చెరు తహసీల్దారుగా భాస్కర్ నియమితు లయ్యారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుత తహసిల్దార్ పరమేశ్వర్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ పరమేశ్వర్ సంగారెడ్డి కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. తహసిల్దార్ భాస్కర్ నాగర్ కర్నూల్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజలు నేరుగా తనను కలిసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు.

ఝరాసంగం నూతన తహసీల్దార్‌గా సంజీవరావు



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం నూతన తహసీల్దార్‌గా సంజీవ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఝరాసంగం తహసీల్దార్‌గా శ్రీనివాస్ కు పదోన్నతి రావడంతో బదిలీ పై వెళ్ళారు. ఈ స్థానంలో కొన్ని రోజులుగా డిప్యూటీ తహశీల్దార్ రాజిరెడ్డి విధులు చేపట్టారు. నూతన బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనకు నాయబ్ తహశీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ రామారావ్,సీనియర్ అసిస్టెంట్ యాసిన్, సర్వేయర్ నర్సింలు సన్మానించారు.

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ-ఝరాసంగం

హైదరాబాద్‌లో ఉంటున్న తన బంధువుల వద్దకు వెళ్లి వస్తానని చెప్పిన ఓ వృద్ధురాలు అదృశ్యమైంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఝరాసంగం మండల పరిధిలోని సిద్దపూర్ గ్రామానికి చెందిన తెలుగు తుల్జమ్మ హైదరాబాద్‌లో ఉంటున్న తమ బంధువు శాంతమ్మ వద్దకు వెళ్లి వస్తానని చెప్పింది. దీంతో ఆమె అల్లుడు రాజు మోటార్ సైకిల్‌పై గ్రామం నుండి ఝరాసంగం గ్రామంలో ఉదయం ఆటో దగ్గర దింపి వెళ్ళిపోయాడు. మరుసటి రోజు హైదరాబాద్‌లోని బంధువులను అడగ్గా.. అక్కడికి రాలేదని సమాధానం ఇచ్చారు. దీంతో చుట్టుపక్కల ఉన్న బంధువులకు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఆమె కుమారుడు తెలుగు లాలప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వట్‌పల్లి ఎస్సైని కలిసిన దేవునూర్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని దేవనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచ్ శంషొద్దీన్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు నర్సింలు, గ్రామ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జైపాల్ తదితరులు ఉన్నారు.

'డబుల్' ఇండ్లల్లో వికలాంగులకు 5-శాతం కేటాయించాలి

- వికలాంగుల సంక్షేమ శాఖలో అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య
- కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సమస్యలపై జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తాం : కలెక్టర్ హామీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని ఎన్పీఆర్డీ(వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ మేరకు ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి అడివయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. 2022 నుంచి వికలాంగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఫలితం లేకుండా పోయిందన్నారు. జిల్లాలో సుమారు 15,000మంది వికలాంగులు పెన్షన్ తీసుకుంటున్నారు. కాగా చాలా గ్రామాల్లో పెన్షన్ మొత్తంపై గల 16 రూపాయలను ఇవ్వడం లేదన్నారు. వికలాంగుల శాఖలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు గుర్తించి వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలన్నారు. జీవో నెంబర్ 1ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలన్నారు.ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వికలాంగులకు కేటాయించాలనే సర్క్యులర్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం కేటాయించాలని జారీ చేసిన జీవో 33ను వెంటనే అమలు చేయాలన్నారు.దళిత బంధు పథకంలో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో ర్యాంపులు నిర్మించాలి.మార్కెట్స్, షాపింగ్ కాంప్లెక్స్ లలో తప్పకుండా ర్యాంపులు నిర్మించాలన్నారు. ప్రతి నెల వైకల్య ధృవీకరణ పత్రాలు జారీ చేయడానికి సదరం క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. స్లాట్ బుకింగ్ సంఖ్య 100 నుండి 200 లకు పెంచాలన్నారు. సంక కర్రలు, బ్లైండ్ స్టిక్స్, వీల్ చైర్స్ వంటివి ఆన్‌లైన్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. ప్రతీనియోజకవర్గంలో 1000 గజాల స్థలాన్ని కేటాయించి భవనాలు నిర్మించాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్టీసీ, మున్సిపల్ శాఖల పరిధిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో వికలాంగులకు 5శాతం కేటాయించాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. గోపాల్, యం. బస్వ రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోవికలాంగులకు ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ జారీ చేసి పని కల్పించాలన్నారు. వీటితోపాటు వికలాంగుల సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. కాగా సంగారెడ్డి జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. వికలాంగ సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించి బాధ్యతని అధికారులను సస్పెండ్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుక్క ఇస్మాయిల్ జయలక్ష్మి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మల్లేశం ఉపాధ్యక్షులు మన్నె పోచయ్య, ప్రకాష్ రావు ,సంగమేశ్వర్, లక్ష్మి ,సత్యనారాయణ, సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు నాగయ్య, లక్ష్మణ్, రాములు, గపూర్, రామచందర్, జిల్లా నాయకులు భాస్కర్, నర్సింలు, ఫర్జానా, అంజయ్య, వినయ్ సాగర్, బాలయ్య, శోభ, లతోపాటు వివిధ మండలాల్లో చెందిన వికలాంగులు పాల్గొన్నారు.

హద్నూర్‌లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత కుమారి పాల్గొని మాట్లాడారు. ప్రతీయేడు ఆగస్టు ఒకటి నుండి ఏడో తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముర్రుపాలను పిల్లలకు తాగిస్తే.. అంటు రోగాల బారిన పడకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని.. అప్పుడే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం పొంది ఎదుగుదల బావుంటుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల సలహాలు, సూచలు పాటించి.. ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకొని రేపటి ప్రపంచానికి పరిచయం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నప్రాసన సామూహిక శ్రీమంతులు, సూపర్వైజర్, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

గద్దర్ మరణం సామాజిక ఉద్యమాలకు తీరని లోటు



నవతెలంగాణ-నారాయణఖేడ్

బాల్యం నుంచి తుది శ్వాస వరకు కష్టజీవుల తరపున కాళ్లకు గజ్జెకట్టి, గొంతెత్తి ఆలపించిన ప్రముఖ ప్రజాగాయకుడు రచయిత, కవి, గుమ్మడి విఠల్‌రావు అలియాస్ గద్దర్ మరణం సామాజిక ప్రజా విప్లవ ఉద్యమాలకు తీరని లోటు అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. సోమవారం నారా యణఖేడ్ అంబేద్కర్ భవన్ వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయ కులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మౌనం పాటించి సంతాపాన్ని పాటించి.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ.. కోట్లాది మంది ప్రజలను తన గానంతో చైతన్య పరిచిన గొప్ప నాయకుడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది ప్రజలను ప్రభావితం చేసిన గొప్ప నాయకుడన్నారు. నాడు టి మాస్ ఉద్యమంలో ఆయన సుమారు 100 సభల్లో పాల్గొన్నారన్నారు. మహాజన పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో, కేవీపీఎస్ నిర్వహించిన ఆత్మగౌరవ యాత్రలో, పూలే అంబేద్కర్ జాతరల్లో ఆయనతో కలిసి పని చేశామన్నారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలు తీరని లోటు అన్నారు. కుల వివక్ష అంటరానితనం అంతం చేయడంతోపాటు కులనిర్మూలన కోసం కృషి చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, దళిత సీనియర్ నాయకులు మనోహర్, అంబేద్కర్ యువజన సంఘం తాలుకా అధ్యక్షులు బి.కాన్షీరాం, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అశోక్, సిఐటీయూ జిల్లా నాయకులు ఎస్.చిరంజీవి, దళిత నాయకులు బోర్గి సంజీవులు, ఎఐఎస్ఐ టి.కుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

కంగ్టి మండంలోని నాగన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి ఏదో రూపంలో లబ్ది చేకూరుతున్నదన్నారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యక ర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జి.సాయిలు, జి.రవి, అనిల్,అఖిల్, శ్రీకాంత్,దేవ్ రాజ్, మహిళలు సంగీత, అంబవ్వ, లక్ష్మి, ముత్తమ్మ, విద్యావతి, ఇందమ్మ, పార్టీ సిర్గాపూర్ మండలాధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్, ఖేడ్ మండల ఎంపీపీ తనయులు రమేష్ చోహన్, మాద్వార్ తండా సర్పంచ్ రాజు, దస్త డిఎస్‌టి తండా సర్పంచ్ రవీందర్, యువత నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మాజీ అధ్యక్షులు మాణిక్యం డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. నారాయణఖేడ్‌లో సోమవారం ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. గత నెల రోజులకు పై నుంచి పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించి.. కనీస వేతనం రూ.26,000 ఇవ్వా లని, ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలన్నారు. జనాభా ప్రతిపాదికన ప్రకారం కార్మికులను నియమించాలన్నారు. ఈ కార్యక మంలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, శ్రీను, తుకారం, రాములు, సాయిలు, మొగులయ్య, పెంటమ్మ సాయమ్మ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ : నిరవధిక సమ్మెలో భాగంగా 32వ రోజైన సోమవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ ప్రకారం పంచాయతీ కార్మికులకు రూ.19,500 వేత నం ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా పదోన్నతి ఇవ్వాలని కోరారు. వయసు మీరిందనే సాకుతో కార్మికులను తొల గిస్తే.. వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. నిరసనలో పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు వెంకయ్య, ఉపాధ్యక్షులు సంజీవులు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భాస్కర్, మోహన్, సుశీల, బిక్షపతి పాల్గొన్నారు.

రైతు కుటుంబం నుంచి ఎస్సై..

- ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన అందోల్ యువకుడు
- 2018లో కానిస్టేబుల్.. నేడు ఎస్సైగా ఎంపిక



నవతెలంగాణ-జోగిపేట

కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఓ రైతు బిడ్డ నిరూ పించాడు. నిరుపేద కుటుంబంలో జన్మించి అకుంఠిత దీక్షతో తర్ఫీదు పొంది లక్ష్యాన్ని సాధించాడు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం తాడ్మన్నూర్ గ్రామానికి చెందిన రైతు గాలయ్య అంబామ్మ దంపతుల కుమారుడు సదానందం ఎస్సైగా ఎంపికై ఆదర్శంగా నిలిచాడు.

సదానందం ప్రాథమిక విద్య స్వగ్రామమైన తాడ్మన్నూర్‌లో పూర్తి చేశాడు. ఉన్నత పాఠశాల విద్య నేరేడిగుంటలో పూర్తి చేసి.. ఇంటర్ జోగిపేటలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల, జోగిపేట ప్రభుత్వ డిగ్రీ నెహ్రూ మెమోరియల్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎలాగైనా ఎస్సై కావాలని తలచి, 2018లో కాని స్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. అనంతరం వచ్చే నోటిఫికేషన్‌లో ఎలాగైనా ఎస్సై ఉద్యోగం సాధించాలని పట్టుపట్టి.. ఉద్యోగం చేస్తూనే తీరిక దొరికానప్పుడల్లా చదువుతూ టీఎస్ఎస్ఎ (ఆర్)ఎస్సై ఉద్యోగం కైవసం చేసుకున్నారు.

ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు : సదానందం

సదానందం 217మార్కులు సాధించి బీసీ కేటగిరీలో స్థానాన్ని కైవసం చేసుకొని ఈ పోస్టుకి ఎంపిక య్యాడు. కష్టంతో కాదు ఇష్టంతో చదివితే ఏ ఉద్యోగమైన సాధించవ చ్చునని, తన తల్లిదండ్రులతో పాటు అన్నలు, అక్కల ప్రోత్స హించారన్నారు. నిరుపేద విద్యార్థులను ఆదు కోవడంతో పాటు, దేశం ప్రగతి కోసం కృషి చేస్తానని సదాన ందం అన్నారు. పేద రైతు కుటుంబంలో జన్మించిన సదానం దం ఎస్సైగా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు గాలయ్య, అంబమ్మలు అన్నారు. తాడ్మన్నూర్ గ్రామస్తులు, మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా వరప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పుట్టినరోజు సందర్భంగా ఆటోలతో ర్యాలీగా తరలివచ్చి వరప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ కార్మికులు, పార్టీ శ్రేణుల సమక్షంలో వరప్రసాద్ రెడ్డి భారీ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలిచే నవయువ నాయకుడు వరప్రసాద్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాల ంటూ.. యూనియన్ నాయకులు, కార్మికులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారి అభిమానానికి వరప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడి భవనానికి రంగులు వితరణ..

మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రానికి తన జన్మదినం సందర్భంగా భవన సుందరీకరణ పనులకు సిబ్బంది కోరిక మేరకు కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి సహకారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

దళితులందరికీ దళితబంధును ఇవ్వాలని.. అమీన్‌పూర్ మండల కేంద్రంలో ఉన్న 393 కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ముందుగా కేసీఆర్ దిష్టిబొమ్మకు పాడె కట్టి.. ఊరేగించి దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో మోసం చేస్తున్నదన్నారు. అమీనప్పూర్ మండలంలోని దళితుల ందరికీ దళితబంధు వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కొట్లాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళ్లు..











నవతెలంగాణ-అమీన్‌పూర్

ఆటా పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ వీరుడి మరణం పట్ల చింతిస్తూ సోమవారం అమీన్‌పూర్ మున్సిపాల్టీ బీరంగూడలో గద్దర్ చిత్రపటానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని అన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి ఎంతో తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాల్టీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీ మహేష్, రమేష్ యాదవ్, నాయకులు కె శ్రీనివాస్, రవీందర్, ప్రకాష్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్, మల్లేష్, భిక్షపతి, సతీష్, రాములు, క్రిష్ణ, శర్మ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి అందోల్ మండల ఎంపీపీ బాలయ్య అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దళిత జాతికి పేదల అభ్యున్నతికి గద్దర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, దుర్గేష్, రాజు, మొగులయ్య, గోపాల్, నర్సింలు, లింగయ్య, యేసయ్య, దీనబంధువు, వినోద్, మహిళా నాయకురాలు కమలమ్మ పాల్గొన్నారు.

వట్‌పల్లి : ఉద్యమ విప్లవ వీరుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి పట్ల దళిత సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకుడు దాసయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకుడు జనార్ధన్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, తాజా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని కంకోల్ గ్రామంలో ప్రజా విప్లకారుడు గద్దర్ చిత్రపటానికి తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తీన్మార్ టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. తన ఆటాపాటతో అందర్నీ చైతన్య పరుస్తూ ప్రతీ ఒక్కరి గుండెల్లో గద్దర్ నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ. సభ్యులు రమేష్ యాదవ్, మొగులు, నాగేష్, నరసింహ, అశోక్,శ్రీనివాస్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో యువజన సంఘాల నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, నర్సింలు, సంగన్న, నాగేష్, రవి, పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

మెదక్
3
నవతెలంగాణ
మంగళవారం 08 ఆగస్టు 2023

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి

ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంతోష



నవతెలంగాణ-కొల్చారం : మండల కేంద్రం కొల్చారంతో పాటు సంగాయిపేట గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల విశిష్టత గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష బాలింతలకు, గర్భిణీలకు వివరించారు. తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలన్నారు. ఇదిలా ఉండగా కొల్చారం గ్రామంలో మూడవ సెక్టార్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనర్సమ్మ, అంగన్వాడీ టీచర్ మేఘమాల ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హైమావతి, స్వరూప, లింగమణి, మంజుల, నీరజ, స్వరూప, ఆశావర్కర్లు వర్ణిక, ప్రమీల, స్వప్న, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదగాలి

నవ తెలంగాణ-నర్సాపూర్

గొల్ల కురుమలు మరింత ఆర్థికంగా ఎదగాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ అన్నారు. శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి రెండో విడత వచ్చిన గొర్రెలను గొల్ల కురుమలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామానికి రెండో విడత గొర్రెలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమలు బిక్షపతి, మల్లేశం, శ్రీనివాస్ ,సుదర్శన్, బాలేష్, నాయకులు వెంకటేష్, స్వామి ,రఘుపతిలు ఉన్నారు.



చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్

చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మెదక్ పురపాలక సంఘ సమావేశ మందిరంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వారానికి రెండు రోజులు అధికారులు చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చేనేత వస్త్రాలు ధరించడం వలన కలిగే ప్రయోజనాల పై వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. తెలంగాణాలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగం పై ఆధార పడి వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. చేనేత కార్మికులు పోటీ తత్వం అలవర్చుకోవాలన్నారు. కొత్త నైపుణ్యం అలవర్చుకొని వస్త్రాలు తయారు చేయాలని తెలిపారు. అగ్గి పెట్టెలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుల గొప్పతనమన్నారు. ప్రజలు నూలు వస్త్రాలు ధరించడం వలన ఆరోగ్యం, ఆనందం, చల్లదనం లభిస్తాయన్నారు. అంతకుముందు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొండా లక్ష్మణ బాపూజీ విగ్రహానికి డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద నుంచి చేనేత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్, చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ సకాలంలో వారికి సంబంధించిన టీకాలు వేయించాలని మండల వైద్యాధికారి వికాస్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని బుగుడాల గల్లి పిహెచ్సి సబ్ సెంటర్లో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ మిషన్ ఇంద్రధనస్సు ద్వారా వారికి సంబంధించిన టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వేదశ్రీ పీహెచ్సీ సిబ్బంది సాయిలు యాదయ్య ఏఎన్ఎం కమల తదితరులు పాల్గొన్నారు.

గొర్లను పంపిణీ చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గొల్ల కుర్మస్తులకు గొర్లను పంపిణీ చేయాలని గొల్ల కుర్మలు కోరుతున్నారు. ఎంపిక చేసిన 66 మంది లబ్దిదారులు గొర్రెల యూనిట్ల కొరకై డబ్బులు చెల్లించి సంవత్సరం గడిచినా ఇప్పటివరకు గొర్రె ల పంపిణీ చేపట్టడం లేదని గొల్ల కుర్మలు ఆరోపిస్తున్నారు. గొర్రెల పంపిణీ విషయంపై స్థానిక వెటర్నరీ డాక్టర్ సుధాకర్ దేశ్ముఖ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గొర్రెల పంపిణీ విషయంలో మొదటిగా నిజాంపేట గ్రామం నుంచి 66 మంది లబ్దిదారులు డిడి కట్టడం జరిగిందని. ఈ గొర్రెల పంపిణీ విషయంలో కాస్త ఆలస్యం జరగడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే లబ్ధిదారులకు గొర్ల పంపిణీ చేపడతామన్నారు. దీంతో లబ్దిదారులు త్వరితగతిన గొల్ల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కుర్మలు వజ్జ రాజయ్య, బక్కోల పరశురాములు, సెనగపల్లి పరశురాములు, రేగుల మల్లేశం, మలగారి దుర్గయ్య, బట్ట మహేష్, బాలరాజు, భూమయ్య కొమురయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ టీకాలు ఇప్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చందునాయక్



నవతెలంగాణ-మెదక్

పిల్లలందరికీ తప్పనిసరిగా టీకాలు ఇప్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలో బస్తీ దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం నిర్వహించి టీకాలు తీసుకోకుండా మిగిలిపోయిన పిల్లలందరికీ టీకాలు ఇప్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ అనిలా, డాక్టర్లు మాధురి, వంశీ, మృణాళిని, సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న మదన్ రెడ్డి, సునీత రెడ్డిలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో సోమవారం జరిగిన పీర్ల జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిలు పాల్గొని పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడన్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ నాయకులు జగదీష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.


స్కూల్ ప్రిన్సిపాల్‌ను నిలదీసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని నందిగామ గ్రామంలోని గుడ్ షెపర్డ్ స్కూల్లో హిందూ విద్యార్థి, విద్యార్థినులకు చేతులకు గాజులు, నుదిటనా బొట్టు, కాళ్ళకి పట్టా గొలుసులు పెట్టుకుని స్కూల్‌కు రావద్దని స్కూలు ప్రిన్సిపాల్ విద్యార్థులకు ఆంక్షలు విధించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించడంతో సోమవారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం స్కూల్ నడిపించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని బీజేపీ నాయకులు స్కూల్ యాజమాన్యానికి హెచ్చరించడంతో విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు విధించకుండా సోదర భావం పెంపొందించేలా స్కూలు నడిపిస్తామని బీజేపీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ప్రశాంత్ గౌడ్, ఆకుల రమేష్, పిల్లల తల్లిదండ్రులు రమేష్, విజయ్, భాను నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-నిజాంపేట

ఇటీవల మృతి చెందిన సీపీఐ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు జీడి యాద గౌడ్ , నందగోకుల్ గ్రామానికి చెందిన దొరగొల్ల దేవరాజ్ కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ తిరుపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్, జిల్లా కార్యదర్శి మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, బోయిని చంద్రం,శ్రీనివాస్ గౌడ్,చింతల నాగరాజు,అందే స్వామి, భూషి రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నగరం గ్రామానికి చెందిన గూగుల్ బాబు (33) జూలై 26న సాయంత్రం అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోయాడు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



- సీజనల్ వ్యాధులతో జర భద్రం
- పంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాల అపరిశుభ్రం
- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- స్వైర విహారం చేస్తున్న దోమలు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండలంలోని 27 గ్రామపంచాయతీలలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెతో మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మరోపక్క వర్షాలు కురుస్తుండడంతో మురికి నీరు రోడ్లపై పారుతుంది అక్కడక్కడ రోడ్లపై గుంతలలో నీరు చేరింది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో వర్షాకాలంలో డెంగీ కేసులు ఎక్కువగానే నమోదయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారిలో సైతం 20 నుంచి 30 శాతం మంది జ్వరంతో బాధపడుతున్న వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఇళ్ల చుట్టుముట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. మండలంలోని 14 గిరిజన తండాలలో పారిశుద్ధం అస్తవ్యస్తంగా తయారైంది. గతంలో బూరుగుపల్లి ఇస్ర నాయక్ తండా, మల్కాపూర్ తండాలో అంటువ్యాధులు ఏర్పడితే వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశుభ్రత పాటించాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమేష్

ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలి. ఇప్పుడు వర్షాలు తగ్గినా ఖాళీ స్థలంలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంది. వాటి నిర్మూలనకు ఆయిల్ బాల్స్ వేయాలి. ప్రజలకు జ్వరం వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

అధికారులను అప్రమత్తం చేస్తున్నాం

రతిక్ ఉన్నిసా ఎంపీడీవో పెద్ద శంకరంపేట్



పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపం లేకుండా చూస్తున్నాం .గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పాలకులు, అధికారులను అప్రమత్తం చేస్తున్నాం పారిశుద్ధ విషయంలో ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. నీటి నిలువలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

ఏడుపాయల అభివృద్ధికి కృషి చేస్తా

నూతన చైర్మన్ బాల గౌడ్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ -పాపన్నపేట : ఏడుపాయల అభివృద్ధికి కృషి చేస్తానని ఏడుపాయల నూతన చైర్మన్ బాల గౌడ్ వెల్లడించారు. సోమవారం ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో పాలకవర్గ సభ్యులతో కలసి రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత చైర్మన్ సమయంలో పూర్తి చేయలేని పనులను పూర్తి చేస్తామని, ఏడుపాయల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ముఖ్యంగా ఏడుపాయలలో సత్రాల కొరత ఉందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి గదుల కొరత తీర్చి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు, తమను ఏడుపాయల రెండు చైర్మన్ గా పర్యాయాలు పనిచేయడానికి అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు, వారి ఆశీస్సులతో ఏడుపాయల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇదిలా ఉండగా 14 మంది సభ్యులతో ఏడుపాయల చైర్మన్గా బాలా గౌడ్ అమ్మవారి సన్నిధిలో ప్రమాణస్వీకారం చేశారు. వీరితో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ తో పాటు 14 మంది సభ్యులు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పాలక వర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసింది వీరే

ఎడుపాయల పాలక వర్గ సభ్యులు గా 14 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో బాలాగౌడ్ చైర్మన్‌గా ఎన్నిక కాగా ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా సీనియర్ పూజారి శంకర శర్మతో పాటు బుసనెల్లి మణెమ్మ, సిద్ది రాములు ఉప్పరి వెంకటేశం, దొడ్ల మనోహర్ పోతుగంటి రఘువీర్, మరమళ్ల నాగభూషణం , మోహన్ రావు, నాయికోటి సాయిలు, ఉప్పరి పెంటాయ్య, రాగి చక్రపాణి, యాద గౌడ్, బాగారెడ్డి, కాశమొళ్ల శ్రీనివాస్ రావు,లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందిపాల్గొన్నారు



ఎమ్మెల్యే దత్తత గ్రామంలో అన్నీ సమస్యలే

పేదలకు అందని డబుల్ బెడ్ రూంలు
నూతన ఫించన్‌ల ఊసేలేదు
ఆత్మగౌరవ యాత్రలో డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



నవతెలంగాణ హవేలీ ఘనపూర్

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దత్తత గ్రామంలో అన్ని సమస్యలే ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన మెదక్ ఆత్మగౌరవ యాత్రలో డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వాడవాడల పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ఎమ్మెల్యే దత్తత తీసుకున్న గ్రామం బూర్గుపల్లిలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆయన ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యేగా ఉండి కనీసం డబుల్ బెడ్ రూంలు, నూతన ఫించన్‌లు అందని గ్రామం ఏదైనా ఉంటే బూర్గుపల్లి గ్రామం అని ఆయన ఆరోపించారు. గుడిసెలో ఉన్న వాళ్ళందరికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పక్కా ఇళ్లను మంజూరు చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఖాళీ స్థలం ఉంటే ఇల్లు కట్టుకోడానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతన్నలు కూడా బ్యాంకుల్లో ఉన్న అప్పును ఎవరూ కూడా చెల్లించవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటగా రైతు రుణమాఫి రూ.2 లక్షలను తప్పకుండా మాఫీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిల్ల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె రాంచాందర్ గౌడ్, శ్యాంసుందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంజుల సిద్ధగౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, మొండి పద్మారావు రాములు, రాములు, శ్రీనివాస్, ,రాములు, యదగౌడ్, రమేష్,రామారావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మరణం బహుజనులకు తీరనిలోటు



ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

నవతెలంగాణ-కొల్చారం

అణగారిన వర్గాలకు బాసటగా నిలిచిన ప్రజా గాయకుడు గుమ్మడి విఠల్ అలియాస్ గద్దర్ (74) మృతి దళిత బహుజనులకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం కొల్చారం జాతీయ రహదారిపై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి చెందడం యావత్తు దళిత, బహుజనులకు తీరనిలోటన్నారు. విప్లవ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న గొప్ప విప్లవ యోధుడు గద్దర్ అని ఆయన కొనియాడారు. అలాగే తూటాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డిన గొప్ప ప్రజా నాయకుడు గద్దర్ అని గుర్తు చేశారు. తెలుగు నేల మీద ప్రజాస్వామిక సంస్కృతిలో పాటలను ఆటలను మాటలను తీర్చిదిద్ది గొప్ప సంస్కృతిక విప్లవానికి పునాదులు వేసిన ఘనత గద్దర్‌దేనన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ తన జీవితాన్ని ఆఖరి రోజుల వరకు పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోషికే యోహాన్, ఎంఎస్ఎఫ్ కొల్చారం మండల అధ్యక్షులు పుర్ర మహేష్, చిన్నిగారి ముర్తుత్, కిష్టయ్య, ఏసు, మల్లయ్య, రమేష్, బాలరాజు, బిక్షపతి, శ్రీకాంత్, కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి చెందిన పట్ల సోమవారం పెద్ద శంకరంపేటలో అంబేద్కర్ చౌక్ వద్ద గద్దర్ చిత్రపటానికి ఎంపీపీ జంగం శ్రీనివాస్ పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గద్దర్ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. ఎంపిటిసి వీనా సుభాష్ గౌడ్, పున్నయ్య. దళిత సంఘాల నాయకులు నాందేడ్ దుర్గయ్య, లక్ష్మణ్ బేతయ్య, శంకరయ్య సాయిలు తుకారం లక్ష్మణ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో

ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామాలలో సేవలందిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో శివ్వంపేటలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 33వ రోజుకు చేరింది. సమస్యల పరిష్కారానికి జీపీ కార్మికులు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలకుండా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డితో సహా గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం మరికొంత మంది గ్రామపంచాయతీ కార్మికులు శివ్వంపేట-తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న శివ్వంపేట ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు ధర్నాను విరమింపజేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జీపి కార్మిక సంఘం నాయకులు శంకర్, బాబు, బిక్షపతి, పద్మ, రాములు, నర్సమ్మ, లక్ష్మీ పోచమ్మ బిక్షపతి, మాణిక్యం, రాజు, నర్సిములు, బిక్షపతి, వెంకటేష్, కవిత, సత్తమ్మ మాధవి, పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో సోమవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ 33 రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. లేనియెడల రాబోయే రోజులలో తెలంగాణ అంతట పెద్ద ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుల యేసు, భత్తుల రాములు, మేకల కిషను, గుడ్ల ,మల్లేశం నరేష్, ఇందిరా, నరసమ్మ ,ఎల్లవ్వ, శ్యామల, నాగవ్వ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి పెద్ద పీట వేసిన సీఎం కేసీఆర్

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్

విద్యా రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి , మహిళా కమిషన్ చైర్పర్సన్ సునితా రెడ్డిలు అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడి కేంద్రాలను పటిష్ఠ పరిచి చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు. విద్యను అందించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోనె మొట్ట మొదటిసారిగా రెడ్డిపల్లి గ్రామంలో మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు.



ప్రభుత్వం మనబడి మన ఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ ,డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ, జడ్పిటిసి బబ్యానాయక్ నాయక్, సిడిపిఓ హేమా భార్గవి ,రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ ,రెడ్డిపల్లి ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ వెంకటేష్ ,ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, సర్పంచులు జితేందర్ రెడ్డి, సేనాధిపతి, లావణ్య రవి, తదితరులు పాల్గొన్నారు.

డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు



నవతెలంగాణ-వెల్దుర్తి

డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మెడికల్ అధికారి డాక్టర్ శిరీష అన్నారు సోమవారం మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనంలో స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. తల్లి బిడ్డ శ్రేయస్సు కోసం తల్లిపాలే శ్రేష్టమని పుట్టిన వెంటనే బిడ్డకు పాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి అనుబంధం ఎక్కువగా ఏర్పడుతుందన్నారు. గర్భం దాల్చిన మొదలు కొని హాస్పిటల్లో మూడు నాలుగు సార్లు చెకప్ చేయించుకొని ప్రపంచానికి పండంటి బిడ్డను అందజేసిన అనంతరం బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు డాక్టర్ శిరీష మాట్లాడారు తల్లి నార్మల్ స్థితికి రావాలంటే బిడ్డకు పాలు ఇవ్వాల్సిందేనని పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు శ్రేయస్కరమన్నారు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడారు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు అక్కడే భుజించి ఆరోగ్యవంతంగా ఉండి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడారు ప్రతి బాలింత అంగన్వాడి కేంద్రానికి వచ్చి పాలు గ్రుడ్డు తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ హెచ్ ఓ ప్రదీప్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు



హకీంపేటలో...

మాసాయిపేట మండలం అక్కింపేట గ్రామపంచాయతీ కేంద్రంలో అంగన్వాడి సెంటర్లో సోమవారం స్థానిక సర్పంచ్ విట్టల్ అధ్యక్షతన ఐసిడిఎస్ రామాయంపేట్ సిడిపిఓ స్వరూప రాథోడ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి హాజరు కాగా, సిడిపిఓ స్వరూప రాథోడ్, సూపర్వైజర్ సుజాత, బ్లాక్ కోఆర్డినేటర్ శోభారాణి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు



నవతెలంగాణ-నిజాంపేట

తల్లిపాలు అమృతమని అప్పుడే పుట్టిన బిడ్డకు పుట్టిన గంట లోపు ముర్రు పాలు తాగించాలని మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం నిజాంపేట మండలపరిధిలోని నస్కల్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లి పాలపైన అవగాహన కల్పించారు. మొదటి పాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని, ముర్రుపాలు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి బాలింతలు, గర్భవతులకు వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు, సామూహిక శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, గ్రామ సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ తీగల జ్యోతి, అంగన్వాడీ టీచర్లు మంజుల, పద్మ,గోదావరి,ఆశ వర్కర్ రేఖ,కార్యదర్శి మమత,అంగన్వాడి ఆయాలు కవిత,భూధమ్మ విజయ, రేషన్ డీలర్ రజిని,తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నర్సాపూర్

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని అంగన్వాడి టీచర్ పాప రాణి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ వెంకటలక్ష్మి ,అంగన్వాడీ టీచర్ పద్మ , తల్లులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

40 ఏళ్ల తరువాత కలిసిన మిత్రులు



నవతెలంగాణ-మెదక్

నాలుగు దశాబ్దాల స్నేహాన్ని పదిలం చేస్తూ ఒకే వేదికగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంతో ఒకటయ్యారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి మెదక్ ప్రభుత్వ బాలుర కళాశాలకు చెందిన పదో తరగతి (1982-83) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 40 ఏళ్ల ఎడబాటు తరువాత ఆత్మీయ సమ్మేళనంతో ఒకే వేధిక మీదకు చేరడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా 40 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టాలు, కలిసి మెలిసి ఆడిపాడిన సంఘటనలను గుర్తుచేసుకున్నారు. కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. త్వరలో కుటుంబ సభ్యులతో కలిసి సమ్మేళనం నిర్వహించుకోని చదువు నేర్పిన గురువులను సన్మానించుకావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తొడుపునూరి సతీష్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, సిద్దిరాములు, కామాటి కృష్ణ, వెంకటేశం, రాంచంద్రరెడ్డి, వినోద్, బూర్ల శ్రీనివాస్, కృష్ణాగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాంమోహన్, మహేశ్, కాశీనాథ్, రవీందర్, శ్రీదర్ రెడ్డి, వీర్ కుమార్, బాస్కర్, రాజశేఖర్, బిక్షపతి పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించనున్న నేపథ్యంతో ఈవీఎంల పనితీరుపై ఓటర్లందరూ పూర్తిగా అవగాహన కలిగియుంటే ఓట్ల ప్రక్రియ శులభతరమవుతుందని నాయిబ్ తహసిల్దార్ పార్థసారథి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రేగులపల్లి,చీలాపూర్,పోతారం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద మొబైల్ వ్యాన్ ద్వార ఈవీఎంల పనితీరు,ఓటు వేసే విధానము,వీవీ ప్యాడ్ ద్వారా ధ్రువీకరించుకునే అంశాలను ప్రజలకు పార్థసారథి వివరించారు.ఓటర్లలో ఈవీఎం యంత్రం పనితీరు ఉపయోగించే విధానం పై అవగాహన కల్పించి ఓటర్లలో చైతన్య పెంపొందించేల ప్రతి గ్రామంలో మొబైల్ వ్యానులను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్టు పార్థసారథి తెలిపారు.కార్యక్రమంలో సర్పంచులు జెల్లా ఐలయ్య,రాగుల మొండయ్య, జెరిపోతుల రజిత, కానిస్టేబుల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చైతన్య యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో సోమవారం చైతన్య యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వైద్యుల నందకుమార్, ఉపాధ్యక్షునిగా చిలుముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గోనె రమేష్, కోశాధికారిగా పెద్దంకుల నాగరాజు గౌడ్,గౌరవ అధ్యక్షులుగా తాళ్ల రాధాకృష్ణ,గౌరవ సలహాదారుడుగా గోనె శ్రీనివాస్, బొజ్జ రాజు,సహాయ కార్యదర్శిలుగా బొజ్జ జగదీశ్వర్, పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా సాయికిరణ్, శేఖర్, బింగి రాజు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నందకుమార్ మాట్లాడుతూ చైతన్య యూత్ కార్యకలాపాలను మరింత విస్తృతపరిచి గ్రామంలో, మండలంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు. సభ్యులు వడ్లకొండ అనిల్ కుమార్, తాళ్ల రవీందర్, బొజ్జ శ్రీధర్, పబ్బోజు రవి, అజయ్, గాజులపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఉద్యోగం సాధించిన మనీషారెడ్డి



నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని బహిలంపూర్ గ్రామానికి చెందిన దుంబాల కృష్ణారెడ్డి నాగమణి కూతురు మనీషారెడ్డికి ఎస్ఐ జాబ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సర్పంచ్ సర్పంచ్ నేర్లపల్లి స్వాతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మనిషా ఎంతో కష్టపడి చదివి ఎస్ఐ ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, అలాగే ఆమె ఉద్యోగం చేసే సమయంలో కూడా ఊరికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. మనీషాను సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు కలిసి సన్మానించారు

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నర్సారెడ్డి



నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుమ్మరి భాగయ్య అనారోగ్యంతో మరణించారు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబానికి అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా కరుణాకర్ గౌడ్ వాసు రవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన నీరుడు శివరాములు (78) ఇటీవల మృతి చెందాడు. సోమవారం తిరుమలన్న యువసేన తరపున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు నర్సింలు, గొల్లపల్లి సుధాకర్ రెడ్డి, తదితరులున్నారు.

హుస్నాబాద్‌లో ఆర్ఏఎఫ్ ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం భౌగోళిక పరిస్థితులను తెలుసుకోవడం కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ నరేష్ కుమార్, హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కోహెడ ఎస్ఐ తిరుపతి, ఆర్ ఏ ఎఫ్ ఇన్స్పెక్టర్లు డీఎస్ మస్కర్, వి. ఏ. రావు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సాంస్కృతికి నిదర్శనం చేనేత వస్త్రాలు



నవతెలంగాణ -దుబ్బాక

భారతీయ హస్తకళ నైపుణ్యానికి దర్పణం, దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమే చేనేత వస్త్రాలని, వీటిని ధరించి నేతన్నలకు అండగా నిలవాలని చిట్టాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పెంటి కిషన్ నేత కోరారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. చేనేత మగ్గాలపై నేసిన చీర,పంచె కట్టు నిజమైన భారతీయ సాంస్కృతికి నిదర్శనమన్నారు. పోగులను వస్త్రాలుగా మలిచి ప్రజల మానాన్ని కాపాడే కులవృత్తిదారులైన చేనేతలకు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించాలని కోరారు.నేతన్నలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని ప్రోత్సాహకాలని అందించాలని విజ్ఞప్తి చేశారు.

మర్కుక్ తహశీల్దారును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల నూతన తహశీల్దారుగా చంద్రశేఖర్రావు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం ముదిరాజ్ మహా సభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ గజ్వేల్ బీఎడ్ కళశాల యాజమాని కుర్షిత్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీటీ బాగ్యరేఖ, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నాయకులు లేటి సంతోష్ రెడ్డి,పాతూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, తదితరులున్నారు.

గద్దర్ మృతి సమాజానికి తీరని లోటు













- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

ప్రజా యుద్ధ నౌక, రచయిత గద్దర్ మృతి సమాజానికి తీరనిలోటని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. గద్దర్ మృతికి జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గుండెకు సంబంధించిన సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం గద్దర్ మృతి చెందడం కష్టజీవుల ఉద్యమాలకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వేదికలకు తీరని లోటని అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన మహాజన పాదయాత్ర, టీమాస్ ఉద్యమాల సందర్భంగా జరిగిన అనేక సభల్లో గద్దర్ పాల్గొని మద్దతు తెలిపారని గుర్తు చేశారు. శ్రమజీవుల హక్కులు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం అనేక పాటలు రాసి తన ఆట పాట మాట ద్వారా ప్రజల మనిషిగా.. ప్రజల తరఫున పోరాడే యుద్ధనౌకగా పేరు పొందారని తెలిపారు. ఆయనపై హత్యాయత్నం జరిగినప్పుడు బుల్లెట్ తన శరీరంలో ఉన్నప్పటికీ దానిని ఖాతర్ చేయకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై ప్రజల్ని చైతన్యవంతం చేసే విధంగా తన గళాన్ని వినిపించారని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి,రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కమిటీ సభ్యులు కొంగరి వెంకటమావో, సనాది భాస్కర్, సర్పంచ్ తాడూరి రవీందర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ చిరస్మరణీయుడని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అన్నారు. హైదరాబాదు ఎల్బీస్టేడియంలో గద్దర్ భౌతికకాయానికి నివాళులర్పించారు. పాటకు మరణం లేదని, తన గానంతో జనంగుండెల్లో నిలిచిన గద్దర్ అమరుడన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం పాటను ఆయుధంగా చేసుకొని రాజ్యానికి ఎదురు నిలిచి, ఎన్నో నిర్బంధాలను తట్టుకుని, చివరి వరకు పోరాడారని కొనియాడారు. దళిత, గిరిజన, పీడిత వర్గాలకు గద్దర్ మృతి తీరని లోటుఅని కవులు, రచయితలు, కళాకారులు ఆయన, ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ మృతి పేద ప్రజలకు తిరనిలోటని గ్రామ పంచాయతీ కార్మికులు పేర్కొన్నారు. గద్దర్ మృతి పట్ల బీసీ సేన విద్యార్థి సంఘం నాయకులు అరుణ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గద్దర్ పీడిత ప్రజల విముక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ కొనియాడారు. సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకుడు వెంకట చారి, యాదగిరి,స్వామి, బలనర్సు, జహంగీర్, నర్సింలు,బుదయ్య పాల్గొన్నారు.



నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో డెమక్రటిక్ అడ్వకేట్ ఫోరం తరపున గజ్వేల్ బార్ అసోసియేషన్ మెంబర్స్ దివంగత ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు పార్థసారథి రాజు, స్వామి , ప్రశాంత్ గారు, నరేష్ చారి, శ్రీనివాస్ గౌడ్ ఎల్లం, నర్సింలు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.


నవతెలంగాణ- గజ్వేల్: దొరల పాలన నుండి విముక్తి కోసం సామాజిక వర్గాల సమానత్వం కోసం పోరాటం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరనిలోటని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల్లో తన ఆటపాటలతో ఉత్తేజాన్ని నింపి తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారని ఆయన అన్నారు. ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పరిపాలన లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండి రాహుల్ గాంధీ సమక్షంలోనే తెలంగాణకు సామాజిక న్యాయం కావాలని ఉద్దేశంతో గజ్వేల్ నుండి పోటీ చేస్తానని ఆయన మనసులో మాట కూడా చెప్పారన్నారు. ఆయన కల నెరవేరకుండానే ఆయన మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలని గ్రామస్తులతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మొనగారి రాజు గజ్వేల్ టౌన్ అధ్యక్షులు, మల్లారెడ్డి గజ్వేల్ మండల అధ్యక్షులు, నక్క రాములు గౌడ్ గజ్వేల్ టౌన్ ప్రధాన కార్యదర్శి, నేత నాగరాజు గజ్వేల్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వైద్ ఖాన్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు పరుచూరి రాజు, విట్టల్, ఎండి బాబా గజ్వేల్ టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు, ఐల మహేందర్ మండల సేవాదళ్ అధ్యక్షులు, మల్లారెడ్డి రైతు టౌన్ అధ్యక్షులు, ముట్రాజ్ పల్లి ఆంజ నేయులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఎండి జాంగిర్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు, నంద కిషోర్, కాళ్ల సాయి నాయిని తిరుపతి ట్రెజర్, రాజు గౌడ్, ఈదుగాని శివుల్లు ఎస్సీ సెల్ గజ్వేల్ టౌన్ అధ్యక్షుడు, యాదగిరి ఎస్సీ సెల్ నాయకులు, అక్కారం యాదగిరి మాజీ ఎంపీటీసీ,జోగిని లక్ష్మణ్ సీనియర్ నాయకులు మహంకాళి చంద్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హసన్, శ్రవణ్ పాల్గొన్నారు.


నవతెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ పట్టణంలో జన్మించిన గుమ్మడి విఠల్ రావు ప్రజా ఉద్యమాలతో మమేకమై గద్దర్‌గా భారత ప్రజా ఉద్యమాల చరిత్రలో తనదైన ముద్రను వేసుకున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక పోరాటానికి ఊపిరిగా గద్దర్ నిలిచారన్నారు. అనేక మందిని తన పాటలతో ప్రభావితం చేసి ప్రజాఉద్యమాల వైపు నడిపించిన గద్దర్ అనేక అస్తిత్వ పోరాటాలకు చుక్కానిగా నిలిచారని కొనియాడారు. గద్దర్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


నవతెలంగాణ-మర్కుక్: ప్రజా గాయకులు, కవి, రచయిత, ప్రజా వాగ్గేయ కారుడు గద్దర్ ఆదివారం ఆసుపత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం సికింద్రాబాద్ లోని ఆల్వాల్ భూదేవి నగర్‌లో ఆయన అంత్యక్రియల ప్రభుత్వ లాచనాలతో అంత్యక్రియలు జరిపారు. ఈ అంత్యక్రియలకు మర్కుక్ బీఆర్ఎస్ నాయకులు కమ్మరి బాలరాజు,గడ్డం ప్రవీణ్ యాదవ్,తుమ్మ కృష్ణ, ఈటమైన బాబు,హజరై నివాళులర్పించారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి తీరనిలోటు అని తన తన కలం ద్వారా గద్దర్ చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు.


డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు













నవ తెలంగాణ రాయపోల్

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పట్టే ముర్రుపాలు శిశువుకు ఎంతో పౌష్టిక ఆహారం డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబాన అన్నారు.సోమవారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి నేటి సమాజంలో పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడంలో మొహమాట పడుతున్నారని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సరస్వతి,పున్నమ్మ, ఆశ కార్యకర్త వనజ, ఆయ రేణుక, బాలింత, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2లో తల్లిపాల వారోత్సవాలు శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలతో వ్యాధికి నిరోధక శక్తి పెరుగుతుందని మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఎంపిటిసిబూరుగుపల్లి రాజిరెడ్డి, సర్పంచ్ మాచాపురం శివయ్య,ఉప సర్పంచ్ స్వప్న నరేందర్ రెడ్డి, సి పి డి ఓ వెంకటరాజమ్మ, విలేజ్ సెక్రటరీ రూప, భారతమ్మ, సూపర్వైజర్ భవాని, మురళి, అంగన్వాడీ టీచర్ సునీత,ఆశా వర్కర్లు అరుణ్ ,జ్యోతి ,లావణ్య హెల్పర్స్ తెలుపులు ఐలవ్వ, రాజేశ్వరి పాల్గొన్నారు.

అమ్మపాలు అమృతం

నవతెలంగాణ-మర్కుక్: అమ్మ పాలు అమృతం కన్న గొప్పవని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు.సోమవారం మర్కుక్ మండల కేంద్రం లో 3 వ అంగన్ వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టాలని సూచించారు. డబ్బా పాలు వద్దు తల్లిపాలే పిల్లలకు తాగించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్య సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి. శ్రీలత ఆశ వర్కర్ లక్ష్మీ, అంగన్వాడి ఆయా బాలమణి, గర్భిణీలు బాలింతలు, తదితరులున్నారు.

ముర్రుపాలతో రోగనిరోధకశక్తి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ ఛాయాదేవి, సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్ అన్నారు. తల్లిపాల వార్షికోత్సవంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం బట్టి రామనపల్లి, బొగ్గులోని బండ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లల ఆరోగ్యం బాగుండడం తో పాటు తల్లి కూడా అనేక రకాల వ్యాధుల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టిక ఆహారం తీసుకొని తల్లిపాల విశిష్టతపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మమత యాదగిరి, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడీ టీచర్స్ స్వప్న, లత, విజయ, ఆశా వర్కర్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలే బిడ్డకు రక్ష

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కేశనాయక్ తండా, చెరువు ముందు తండాల్లో తల్లిపాల వారోత్సవాలు సోమవారం అంగన్వాడి సెంటరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో జయమ్మ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని తెలియజేశారు. ముర్రుపాలు పట్టడం వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని అన్నారు. అంతేకాకుండా పసి బిడ్డకు ఆరు నెలల వరకు తప్పకుండా పాలు ఇవ్వాలని తెలియజేశారు. అలాగే గర్భిణీలు పౌష్టికాహారం తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, ఉపసర్పంచ్ భాస్కర్ అంగన్వాడి టీచర్లు సరోజన, శ్రీలత, గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు మంచి పౌష్టికాహారం

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పదిలోని బస్వాపూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య శాఖ సహకారంతో సర్పంచ్ అలెటి మమతాఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమతనింద్రసేనరెడ్డి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికాహారన్నీ తీసుకోవాలని అన్నారు. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవని తెలిపారు. పౌష్టి ఆహారంతో పాటు గర్భిణీలకు వ్యాయామం కూడా అవసరమని అన్నారు. కుటుంబంలోని వ్యక్తులు అందరు కూడా గర్భిణీలపై గౌరవంతో మెలగాలని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగిస్తే వారికి రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరు నెలల తర్వాత పుట్టిన బిడ్డకు కూడా పౌష్టికాహారం అందిస్తే వారికి మంచి రోగ నిరోధక శక్తి తో పాటు ఆరోగ్యపరంగా దృఢంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, ఆశా కార్యకర్తలు గృహినిలు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు, మురికి కాల్వ పనులు ప్రారంభం



నవ తెలంగాణ- దుబ్బాక

రూ.30 లక్షల వ్యయంతో దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు, మురికి కాల్వ పనులకు కొబ్బరికాయ కొట్టి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అన్నింటా ఆదర్శంగా దుబ్బాక మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు తమ వ్యాపార,ఇంటి,నల్ల పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త చింతరాజు గుప్తా, వెనిశెట్టి సుభాష్, పలువురు వ్యాపారవేత్తలు,బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,వర్క్ ఇన్ స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కోర్టు భవనం పనులకు శంకుస్థాపన ఎప్పుడు?



నవతెలంగాణ- దుబ్బాక

జూనియర్ సివిల్ జడ్జి కోర్టును దుబ్బాకలోనే కొనసాగించాలని ఇందుకు సంబంధించిన నూతన భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన ఎప్పుడు చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మేట ఏసురెడ్డి డిమాండ్ చేశారు. కోర్టును దుబ్బాకలో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాక పట్టణ బంద్ నిర్వహించారు. కోర్టును ఇక్కడే కొనసాగించాలంటూ పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో జే.ఏ.ప్రవీణ్ కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండల అధ్యక్షులు ఏసు రెడ్డి,కొంగర రవి,జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్, శ్రీరామ్ నరేందర్ లు విలేకరులతో మాట్లాడారు.దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి గత పదేల్ల కింద దుబ్బాకకు కోర్టును తెచ్చారని, నేడు బిఆర్ఎస్ నాయకుల అసమర్థత వల్లే ఇక్కడి నుండి తిమ్మాపూర్ గ్రామానికి తరలిపోతుందని మండిపడ్డారు.ఇక్కడి మున్సిపల్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు దుబ్బాక వాసులు కారా? వారికి దుబ్బాక అభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. వారంలోగా దుబ్బాకలో కోర్టు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయాలని, లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, వంటావార్పు వంటి కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మంద శ్రీనివాస్,ఆకుల భరత్, భాస మధు,ఇస్తారిగల్ల మల్లేష్,పలువురున్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట కలక్టరేట్ ఎదుట కేజీబీవీ వర్కర్లు ఆందోళన నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కేజీబీవీ లలో నాన్ టీచింగ్ వర్కర్స్ పని చేస్తున్నారని అయినా కూడా వీరికి ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తక్షణమే ప్రకటించిన విధంగా కేజీబీవీ వర్కర్లందరిని రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.అదే విధంగా ఏఎన్ఎం లకు మూడు రోజుల నైట్ డ్యూటీలు రద్దు చేసి రెండవ ఏఎన్ఎం ను నియమించాలి.వీక్లీ ఆఫ్స్ ను నిర్దిష్టంగా అమలు చేయాలి.అన్ని స్కూళ్ళలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, అప్ గ్రేడ్ చేసిన కేజీబీవీ లకు అదనపు సిబ్బందిని నియమించాలి. పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వంట పత్రాలు అందించాలి.ప్రమాదంలో మరణించిన కేజీబివి వర్కర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అలాగే అనధికారికంగా తొలగించిన నాన్ టీచింగ్ వర్కర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ కేజీబివి నాన్ టీచింగ్ వర్కర్స్ రజిత, కవిత, శ్రీలత, అలివేలు, భారతి, నర్సవ్వ,శోభ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఘన సన్మానం



నవ తెలంగాణ -గజ్వేల్

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని చేనేత సంఘంలో చేనేత కార్మికులు బొల్లు సుదర్శన్ ఆడెపు భూమయ్య దండే అంజయ్య మెరుగు జగదయ్య దేవసాని పోశెట్టిని ఘనంగా సన్మానించారు. తలకొక్కుల దుర్గాప్రసాద్ పద్మశాలి సంఘ అధ్యక్షుని ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గౌరవ అధ్యక్షులు స్వర్గం రాజేశం, ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్, కోశాధికారి సూరలింగం ,ఆడెపు బాలచంద్రం, దేవులపల్లి రాజారాం, గాడి పల్లి బలరాం, పూలసత్యం, సబ్బని నరేష్, గాడి పల్లి విజయ్, చెప్పాల మల్లేశం, యూత్ అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, ఎడెల్లి మహేందర్, పెండ్యం కృష్ణ, గుండు మల్లేశం ,మెరుగు శ్రీనివాస్ మంగలపల్లి సత్యం, గుండు చంద్రశేఖర్, దార సంతోష్, దావత్, సతీష్, పద్మశాలి కుల పెద్దలు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



నవ తెలంగాణ -దుబ్బాక

ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాలను విద్యార్థులు శ్రద్ధగా వినడం, వాటిని అధ్యయనం చేయడం వంటి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ తెలిపారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత(కెసిఆర్)పాఠశాలలో "సామాజిక సమరసత వేదిక,యూత్ ఫర్ సేవ" ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్,డెంటల్ డాక్టర్ అరవింద్,సాయిరాం లతో కలిసి విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.దుబ్బాక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఈ ఉచిత స్కూలు బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కేసిఆర్ స్కూల్ హెచ్.ఎం గాజుల రామచంద్రం,ఎస్ఎంసి చైర్మన్ కట్కూరి రామచంద్రం,పాఠశాల ఉపాధ్యాయ బృందం,మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిఆర్ పి నవీన్,యూత్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ మాల రమేష్,పలువురు పాల్గొన్నారు.

నంగునూరులో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ పైన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దేశి రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేంతమైన రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ రంగనాథ్, ఏఎస్ఓ నర్సింలు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ జైపాల్ యాదవ్, కుమారస్వామి మండలంలోని ఉపాధ్యాయులు,సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు,పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళి

నవతెలంగాణ-సిద్దిపేట

భూమికోసం, భుక్తి కోసం ప్రజా ఉద్యమంలో, జననాట్యమండలిలో, సామాజిక సేవలో పని చేసిన ప్రజాయుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్నట్లు మాజీ నక్సలైట్ల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, వెంకట్, సమియోద్దీన్, బట్టు భాస్కర్‌రెడ్డి తెలిపారు. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప నాయకుడు గద్దర్ అని అన్నారు. ప్రజల మనసులో గద్దర్ ఎప్పటికీ స్థిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జప్తినాచారం వాసికి ఎయిమ్స్‌లో మెడికల్ సీటు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం జప్తినాచారం గ్రామానికి చెందిన పబ్భోజు కనక నారాయణచారి కుమార్తె కృతికకు భూపాల్‌లోని ఎయిమ్స్‌లో మెడికల్ సీటు వచ్చింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న ఆమెకు మెడికల్ సీట్ రావడంతో గ్రామస్తులు అభినందించారు. సోమవారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా శాలువాతో సత్కరించారు. కష్టపడి చదువుతే ఏదైనా సాధించవచ్చని విషయాన్ని కృత్తిక నిరూపించిందని తెలిపారు.



పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం, ఖమ్మం పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన మంత్రి నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కుటుంబ సభ్యులు వెంకట, రాజు, శ్రీకాంత్, స్వప్న, శ్రీరామ్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ అందే భూపాల్, ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఉద్యోగానికి పేట మండల యువకుడి ఎంపిక




నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలోని శివయ్యపల్లి గ్రామానికి చెందిన చిలకముక్కు మధుసూదన్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఎస్సైగా ఉద్యోగం సాధించిన మధుసూదన్‌ను సోమవారం యువకుడి తల్లిదండ్రులు సత్తెమ్మ అనంతరావుతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

కొండాపూర్ ఎంపీడీవోగా మధులత

నవతెలంగాణ-కొండాపూర్



కొండాపూర్ నూతన ఎంపీడీవో మధులత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పుల్కల్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆమె.. బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో విజయలక్ష్మి పుల్కల్ మండలానికి బదిలీ అయ్యారు.

జిన్నారం తహసీల్దారుగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-జిన్నారం

మండల తహసీల్దార్‌గా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన దశరథ్‌సింగ్ రాథోడ్ బదిలీపై వెళ్లగా.. నూతన తహసీల్దారుగా రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, సర్వేయర్ రామభద్రం, సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

ఆడపడుచులంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ పేర్కొన్నారు. సోమవారం నంగునూరు మండలం ఖాతా,కొండంరాజ్ పల్లి, ఘణపూర్ గ్రామాల్లో రుతుప్రేమపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల సర్పంచ్లు చల్ల దశమంతా రెడ్డి, నారోజు విజయలక్ష్మి,బత్తుల రజితలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుప్రేమతో మహిళలకు డబ్బు ఆదా, ఆరోగ్య రక్షణ దోహద పడుతుందన్నారు. మహిళలు, యువతుల వ్యక్తిగత పరిశుభ్ర పరమైన, హానికర వ్యర్థాలు వెలువడని పరిసరాల అవగాహన సదస్సు, ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్స్ ఉచిత పంపిణీ అందజేయడం జరుగుతుందన్నారు. అనారోగ్యం పాలు కాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా బతికితేనే ఆరోగ్య తెలంగాణ అవుతుందని చెప్పారు. రుతుచక్రం లేకుంటే జీవన చక్రం లేదని, మనిషి మనుగడకు మూల కారణం రుతుచక్రం. అభివృద్ధి చెందిన అమెరికా, యూరప్ దేశాల్లో ఈ మెన్స్ట్రువల్ కప్పులు వాడుతున్నారని, వారి తరహాలోనే మన నంగునూరు మండల అక్కా, చెల్లెలు ఆరోగ్యంగా ఉండాలని ఈ రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. మహిళలు సైతం ముందుకొచ్చి ఈ రుతుప్రేమ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే ఫ్రై డే డ్రై డేగా జరపాలని వర్షాకాల రీత్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వా ఉంటాయని, దీంతో డెంగీ వచ్చే ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతీ ఇళ్లు శుభ్రంగా నిలిపినట్లే, గ్రామాన్ని శుభ్రంగా నిలపాలని ప్రజలను కోరారు.తడి, పొడి వేర్వేరుగా చేస్తున్న క్రమంలో ఈ హానికరమైన చెత్తలో భాగమైన శానిటరీ ప్యాడ్స్ వల్ల ఎంత నష్టమో వివరించారు. రుతుప్రేమ మెన్స్ట్రువల్ కప్పుల ద్వారా డబ్బులు ఆదా, ఆరోగ్య రక్షణ, స్వచ్ఛత ఉంటుందని, ఆ దిశగా ప్రతీ మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక,డీపీఓ దేవికి దేవి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,వైద్య సిబ్బంది, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మెన్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

ఉల్లెంగల సేవా ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన ఉల్లెంగల ఏకానందం పుట్టినరోజు వేడుకలను సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, తిమ్మాపూర్ మండలాల ప్రజాప్రతినిధులు, చేర్యాల మండలంలోని ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు ఏకానందం మెమొంటో లు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళలందరికీ గోడ గడియారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకానందం సతీమణి మాజీ జెడ్పిటిసి పద్మ, చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, సోషల్ మీడియా మండల కన్వీనర్ తాటికొండ సదానందం, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. నాజర్ తోపాటు మండలంలోని సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐగా ఉత్తీర్ణత సాధించిన చందుకు సన్మానం

నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని మర్రి ముచ్చాల గ్రామానికి చెందిన చుంచు చందు ఆదివారం విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా సోమవారం ఎంపీపీ తలారి కీర్తన కిషన్ అతనితో పాటు తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ చందును నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చందు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించిన కొడుకు వృద్ధిలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తలారి ప్రదీప్, కిషోర్,భాను, కిషన్, చందు, శ్రవణ్, సురేష్, రజనీకాంత్, దయాకర్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి

నవతెలంగాణ-జోగిపేట

బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని జోగిపేట సీడీపీఓ రేణుక అన్నారు. సోమవారం జోగిపేటలోని 9,11,12,14 అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ముర్రుపాలు ఆరు నెలల పాటు తాగించాలని, దీంతో బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతు ందన్నారు. గర్భిణీ స్త్రీలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు జ్యోతి, శోభారాణి, అంగన్వాడి టీచర్లు ఎం.శేకమ్మ



లలిత, రుక్మిణి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మంగోలు, జప్తినాచారం గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, మంగోల్ సర్పంచ్ పుల్లజ్ కిరణ్ కుమార్చారి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు సీఎం ఆర్ ఎంతో సహాయపడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు సీతారాజు రామ్‌రెడ్డి ఉన్నారు.

అలీ అబ్బాస్ మొహరం జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని మంబాపూర్ గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే ఆలీ అబ్బాస్ మొహరం జాతర వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్ పలువురు నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా నిర్వహించే ఆలీ అబ్బాస్ మొహరం జాతర మహోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. మూడ్రోజుల పాటు ఘనంగా ఈ ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ తలారి దయానంద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల రాజు, నాయకులు నాగరాజు ,శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీనివాస్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ కిట్టు అందజేత

నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన యువకులకు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య సోమవారం క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో ప్రావీణ్యత కనబరిచి గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు.

గుమ్మడిదల తహసీల్దార్‌గా గంగాభవాని

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలానికి నూతన తహసీల్దారుగా వి.గంగాభవాని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ డిస్టిక్‌లో విధులు నిర్వహించి ప్రస్తుతం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా గంగాభవాని



మాట్లాడుతూ.. గతంలో పనిచేసిన తహసీల్దార్‌కు సహకరించిన విధంగా మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ట్రస్మా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా సోమేశ్వర్ రెడ్డి



నవ తెలంగాణ-కొండపాక : ట్రస్మా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా గజ్వేల్ జీడిఆర్ స్కూల్ కరస్పాండెంట్ సోమేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రిసార్ట్‌లో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు శేఖర్ రావు మాట్లాడుతూ ట్రస్మా సంఘాన్ని బలోపేతం చేయడానికి అందరూ పాటుపడాలన్నారు. కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారిందని ఇప్పటికీ కోలుకోవడం లేదని తెలిపారు. ఎన్నో పాఠశాలలు కనుమరుగయ్యాయని పేర్కొన్నారు. ఐటీ రిటర్న్స్ పాఠశాలలు చేసుకొని అవకాశాలు పొందాలన్నారు. పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘానికి అన్ని విధాలుగా సహకారాలు అందించాలని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సోమేశ్వర్ రెడ్డి,కార్యదర్శి సిద్దిపేట అంబిటస్ పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి , ట్రెసరర్‌గా దుబ్బాకకు చెందిన కుంట్ల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గాహుస్నాబాద్ చెందిన రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గీతాంజలి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

విద్యార్థి మృతికి కారణమైన గీతాంజలి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ. జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో కలలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎడీ వెంకటేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి కుటుంబానికి రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యంపైయ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను, సంతు, హరీష్ పాల్గొన్నారు.



ఘనంగా పీర్ల పండుగ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గ్రామస్తులలకు శుభమే కలగాలని ప్రతి సంవత్సరం పీర్ల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో పీర్ల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు బాగా పండాలని ప్రతి ఏట గ్రామంలో ప్రత్యేక పీర్ల పండుగ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొహరంతో అన్ని గ్రామాల్లో పీర్ల పండుగ అయిపోతుందని అక్కారంలో మాత్రం ప్రత్యేకమైన రోజు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శ్రీకాంత్, స్వామి పాల్గొన్నారు

ఓపెన్ స్కూల్ ప్రవేశ పరీక్షల పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం పెద్దమ్మ గడ్డ లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో సోమవారం ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయకర్త ఎస్. వెంకట స్వామి ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నమోదు ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రవేశములకు ఈ నెల 10 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్న చేర్యాల మండలం ముస్త్యాలలోని మోడల్ స్కూల్ ను సందర్శించి, ఉపాధ్యాయులకు ప్రవేశ విధానం,వివిధ అంశాల గూర్చి వివరించారు. మండల విద్యాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేవి పచ్చి అబద్ధాలు
కోర్టు దుబ్బాక లోనే ఉంటుంది



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక కోర్టు తిమ్మాపూర్‌కు తరలిపోతుందన్న కాంగ్రెస్ నాయకుల మాటలు అవాస్తవమని, ఎమ్మెల్యే రఘునందన్ రావువి పచ్చి అబద్ధాలేనని, యధావిధిగా దుబ్బాకలోనే కోర్టు ఉంటుందని పంచాయతీరాజ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి వారు మాట్లాడారు. దుబ్బాక పట్టణ కేంద్రంలో కోర్టు భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలమిచ్చేందుకు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ముందుకొచ్చారన్నారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, తమ తిమ్మాపూర్ గ్రామంలో కోర్టుకు ఇస్తామన్న భూమిని వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,పలువురు నాయకులు ఉన్నారు.

ఐక్యంగా పోరాడుదాం



నవ తెలంగాణ- సిద్దిపేట

ఐక్యంగా పోరాడుదాం ...హక్కుల్ని సాధించుకుందామని వివిధ సంఘాల ప్రతినిధులు శ్రీహరి యాదవ్, లక్కరసు ప్రభాకరవర్మ, మామిండ్ల ఐలయ్య యాదవ్, తుమ్మల శ్రీనివాస్, యాదనరేందర్ కొత్వాల్, వ్యాసభట్ట దయానంద్ రాజు,బోయ రాములు అన్నారు. పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో మండల్ డే సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సభలో బీసీల రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టి వెంటనే అమలు చేసేలా మనమందరం ఐకమత్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రియ సంఘం అధ్యక్షులు శంకర్ , సుధాకర్ వర్మ, రమేష్, పరుశరాములు గౌడ్, పాతుకుల వెంకటేశం యాదవ్, ఎద్దు యాదగిరి యాదవ్, కాటుక నరసింహులు యాదవ్ , ఆర్పి యాదవ్, జక్కుల బాలమల్లు యాదవ్, ఐతమ్ రాజు యాదవ్, పయ్యావుల ఎల్లం యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, బొల్లు రాము యాదవ్, చింతల కుమార్ యాదవ్, పయ్యావుల శ్యామ్ యాదవ్ , బట్టు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎదురు ఎదురుగా వస్తున్న
రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ టేక్మాల్

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన టేక్మాల్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం, టేక్మాల్ నుంచి వేల్పుగొండ వైపు వైపు వెళుతున్న బైక్‌ను అదుపుతప్పి ఢీకొట్టడంతో వేల్పుగొండ గ్రామానికి చెందిన తుపాకుల రమేష్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం టేక్మాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన, వైద్యులు పరిస్థితి విషమించిందని 108లో జోగిపేట ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





నవ తెలంగాణ-మిరుదొడ్డి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు మండల కార్యదర్శి అంజయ్య అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె నెలరోజులు దాటిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తారు. గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు సురేందర్, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : గ్రామ ప్రజలు కోసం నిత్యం వివిధ పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న కార్మికుల సమ స్యలను పట్టించుకోవడం లేదని మండల అధ్య క్షుడు మస్కూరి శంకర్ ఆరోపించారు. సోమవారం రోజుకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 32 వ రోజుకు చేరుకుంది. మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు





నవతెలంగాణ-తొగుట

గద్దర్ విప్లవ ఉద్యమాల ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి నివాళ్ళు అర్పిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ తన పాట మాటలతో తెలంగాణ అవశ్యకతను వివరించి తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించారని అభిప్రాయం వ్యక్తం చేశారు.చివరి దశలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని తెలిపారు.క్రియాశీల రాజకీయల్లో పాల్గొని మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్న సందర్భంలో ఆయన మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. గద్దర్ భౌతికంగా మన నుంచి దూరమైన తన పాటల రూపంలో మన మధ్యలోనే ఉంటారని కొనియాడారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గద్దర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు ఎస్ జనార్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది సాయిబాబా, మాజీ జనరల్ సెక్రెటరీ ఎం సత్యనారాయణ, తుంగ కనకయ్య, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సిహెచ్ కనకయ్య, పర్వతం రాములు, కాంతారావు, పి యాదగిరి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ-సిద్దిపేట

బాధిత, పీడిత విప్లవ గళం గద్దర్ అమరుడని, ఆయన లేనిలోటు తీర్చలేనిదని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం అన్నారు. గద్దర్ చిత్రపటాన్ని రుస్తుం గిసి ఆవిష్కరించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా, పాటగా, కవిగా, రచయితగా, ప్రజల గుండె చప్పుడుగా నిలిచిపోతారని అన్నారు. అతని ఆత్మకు శాంతి కలగాలని, వారి చిత్రాన్ని చిత్రించి నివాళి అర్పించారు. ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం, ప్రముఖ కవి మైమూద్ పాష ఎండి ఉస్మాన్, మహ్మద్ రహీం తదితరులున్నారు.

అన్యాయం చేస్తే ప్రజాప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం
సర్పంచ్ చెరుకు రమణారెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

గృహలక్ష్మి పథకం అములులో ఇండ్లు లేని నిరుపేదలకు అన్యాయం చేస్తే వారితోనే స్థానిక ప్రజాప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని సీపీఐ(ఎం) పార్టీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి హెచ్చరించారు. సోమవారం అయినాపూర్ గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి అయినాపూర్‌కు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు వచ్చాయని చెప్పి కొంతమందిని తన ఇంటికి పిలిపించుకొని గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేసేస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్టు సమాచారం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి నిజమైన ఇండ్లు లేని నిరుపేదలను గ్రామ సభ నిర్వహించి ఎంపిక చేయాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుపేదలైన లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేపడతామని స్థానిక ప్రజాప్రతినిధులన్ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లోకి మీడియా, విద్యార్థి సంఘాలను అనుమతించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలో ప్రభుత్వ విద్యా సంస్థలలోకి మీడియా, విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలను అనుమతించద్దని తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ కమిషనర్ దేవసేన ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్ లు డిమాండ్ చేశారు. విద్యా శాఖ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి కౌన్సిల్ పిలుపు మేరకు సోమవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాడే విద్యార్థి సంఘాలను, ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ సమాజ హితం కోసం కృషి చేస్తున్న ఫోర్త్ ఎస్టేట్స్ లో ఒక భాగం అయిన మీడియాను ప్రభుత్వ విద్యాసంస్థలలోకి అనుమతించొద్దు అంటూ ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గు చేటని అన్నారు. తక్షణమే విద్యా శాఖ పునరాలోచించి ఇచ్చిన ఉత్తర్వులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు బేరర్స్ రామగళ్ల నరేష్,చిట్యాల శేఖర్, జిల్లా నాయకులు బొప్పపూర్ జెనిత్, బాణోత్ నవీన్, సీరుగంటి శ్రీనివాస్, బెగరి లోకేష్ లు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్యవైశ్య మహాసభ ఆర్థిక సహకారం



నవ తెలంగాణ-సిద్దిపేట

కిడ్నీ బాధితునికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన రూ 30 వేలు ఆర్థిక సహకారం అందించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నారాయణరావుపేట మండలం గుర్రాల గుంది గ్రామానికి చెందిన నిరుపేద గరిపెల్లి బాల్ లింగంకి రెండు కిడ్నీలు చెడిపోయి, డయాలసిస్ చేస్తున్నారని తెలిపారు. మందులకు, ట్రాన్స్ పోర్ట్ ఖర్చులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విషయం తెలుసుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వైశ్య నాయకుల సహకారంతో బాల్ లింగం కు రూ 30 వేలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ మాట్లాడుతూ జిల్లా లో నిరుపేద ఆర్యవైశ్యులకు సహకారం అందించడమే కాకుండా, వైశ్యేతురులకు సైతం వివిధ రకాల సేవలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సమాజంలో ఉన్న నిరు పేదలకు పుస్తె - మట్టెలు అందించారు. ఈ మధ్యనే నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన పేద వృద్ధ మహిళ కాలు విరిగి ఆర్థిక సమస్యలతో బాధ పడుతున్నారని తెలిసి రూ 15వేలు, అదే విధంగా కోహెడ మండలంలోని చిన్నారి విష్ణు కు బ్రేన్ ట్యూమర్ వచ్చి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి రూ 30వేలు, పోతరెడ్డిపేటకు చెందిన కిడ్నీ బాదితుడు కాశినాథ్ కిరూ 25వేల ఆర్థిక సహకారం అందించడమైనదని, చేర్యాల లో పేద ఆర్యవైశ్య కుటుంబలకు స్వయం ఉపాధి క్రింద కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్, ఫ్లోర్ మిల్లు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శి మంకల నాగరాణి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాడిశెట్టి హేమలత,జిల్లా మహిళా విభాగం కోశాధికారి మార్యాల వాణి,జిల్లా వాసవి సేవాదల్ కోశాధికారి చింత రాజేంద్ర ప్రసాద్,సిద్దిపేట డివిజన్ చైర్మన్ గంప కృష్ణమూర్తి, జిల్లా వాసవి సేవాదల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంకాల నవీన్ కుమార్ ,కార్యదర్శి మార్యాల వీరేశం చిన్న కోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తడకమడ్ల రమేష్, మహాసభ నాయకులు అల్లాడి శ్రీనివాస్,జిల్లా లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వద్దు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎంపీపీ సాయిలు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వం మీరుదొడ్డి, భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 75 వేల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో అవసరమైన పరికరాల కొనుగోలు కోసం జన ఆరోగ్య సమితి సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తీర్మానం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేయకుండా రోగులకు సక్రమంగా ఉపయోగపడేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మి లింగం, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఎంపీడీవో రాజిరెడ్డి, డాక్టర్ సమీనా సుల్తానా, డాక్టర్ తేజస్విని, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక పలువురు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం





నవతెలంగాణ-మిరు దొడ్డి

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు దగ్ధమైన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గుండం వెంకటమ్మ ఇంట్లో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం జరిగిందని బాధితురాలు వాపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలతోపాటు, పదివేల రూపాయల నగదు దగ్ధమైనట్లు బాధితురాలు వెంకటమ్మ తెలిపారు. ఇంట్లో మంటలు ఎగిసిపడుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలి



నవతెలంగాణ-తొగుట

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనుబంధ సంస్థలు అన్ని పని చేయాలని రాష్ట్ర ఫిషర్ మెన్ ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మత్స్య శాఖ విభాగం గాంధీభవన్ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి తెలం గాణ ఫిషర్మెన్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు. ముఖ్య అతిథిగా జాతీయ ఫిషర్మెన్ చైర్మన్ ఫెర్నాండో హాజరైనట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనుబంధ సంస్థలు అన్ని పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.అలాగే దుబ్బా కలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం



నవ తెలంగాణ మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామస్తుల దశాబ్దాల కళ ఎట్టకేలకు నెరవేరింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు చొరవతో సుమారు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అలాగే మూడున్నర కోట్ల రూపాయల మొత్తం (5 కోట్ల)తో బిటి రోడ్డు మరమ్మత్తు పనులు సోమవారం రోజున రుద్రారం గ్రామ సర్పంచ్ మల్లన్న గారి శాంతవ్వ ,బీజేపీ జిల్లా కార్యదర్శి భిక్షపతి, కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రారం గ్రామ శివారు నుంచి భూంపల్లి రోడ్డు హనుమాన్ దేవస్థానం వరకు సీసీ రోడ్డు మరమ్మతులు దాని తర్వాత బిటి రోడ్డు పనులు జరగనున్నాయని తెలిపారు. దశాబ్దాలుగా గుంతల మయంగా ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్తే సానుకూలంగా స్పందించి వారు కృషి చేసి పనులకు శాంక్షన్ ఇచరణారు, ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభం అవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి, జిల్లా నాయకులు, , రమేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణంలో పంచాయతీ భవనం కట్టాలి





నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామం అయినా మామిడ్యాల గ్రామానికి గ్రామపంచాయతీ భవనం కట్టాలని సర్పంచ్ వార్డు మెంబర్లు తీర్మానం చేశారు. తీర్మానం ప్రకారం మామిడియాల్లో ఉన్న పిహెచ్సి పక్కనే గ్రామ పంచాయతీ కట్టడానికి ముగ్గు పోయాలి. అయితే గ్రామంలోని కొంత మంది యువకులు గ్రామ పంచాయతీ అక్కడ కడితే దూరమవుతుందని క్రీడా ప్రాంగణంలో కడితే అందరికీ అందుబాటులో ఉంటుందని వారు ఏఈ చక్రధర్‌తో తెలుపగా వారు తమకు మరోసారి గ్రామ సర్పంచ్ తీర్మానం ఇస్తే పనులు మొదలు పెడతామని వారు తెలిపారు. అయితే యువకులు హాస్పిటల్ గ్రామ పంచాయతీ ఒకే దగ్గర ఉంటే సమస్యలు ఏర్పడతాయని అందువలన ఆ చోట గ్రామపంచాయతీ నిర్మాణం చేయకూడదని తెలిపారు క్రీడా ప్రాంగణంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కడితే అందరికీ అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు. ఈ విషయంలో సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాల మేరకే తీర్మానం ఇస్తామని తెలిపారు.

మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ -దుబ్బాక

మహిళలు, బాలికల రక్షణ చట్టాల పట్ల దుబ్బాక ఎస్ఐ వి.గంగ రాజు సోమవారం పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జెడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడారు.బాలికలు కష్టపడి చదవి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు.ఏదైనా అత్యవసర,ఆపద వేళల్లో 100 నెంబర్ కు కాల్ చేయాలన్నారు.మహిళల భద్రతకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.హెచ్ఎం నాగభూషణం,షీ-టీం సిబ్బంది,ఏఎస్ఐ ముజీబ్,పిసీ స్వామి,మహిళా కానిస్టేబుళ్లు పద్మ,సంగీత పలువురు పాల్గొన్నారు.

మార్కండేయ దేవాలయానికి విగ్రహాలు
సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ తునికి బొల్లారం మామిడియల్ గ్రామంలో నిర్మిస్తున్న మార్కండేయ దేవాలయానికి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ రూ.50 వేలను అందజేశారని కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహాలను తయారు చేయించేందుకు ముందుకు వచ్చారని విగ్రహాల తయారీకి అయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని అందులో భాగంగా రూ.50 వేలను అందజేశారని కమిటీ సభ్యులు తెలిపారు. సర్పంచ్ కుటుంబానికి ఎల్లప్పుడు శివుని అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సనాతన్ పంతులు బల్ల నర్సింలు, జోగు యాదగిరి గాజుల పెంటయ్య అవధూత బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు

చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం

నవతెలంగాణ-సంగునూరు

వివిధ కారణాలవల్ల చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యా విధానం ఒక వరం లాంటిదని మెదక్ ఉమ్మడి జిల్లాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సంబంధించిన గోడపత్రిక, బ్రోచర్ ను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి రవీంద్ర రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విద్యా విధానం పది, ఇంటర్ రెగ్యులర్ తో సమానమని పేర్కొన్నారు. వివిధ కారణాలవల్ల చదువు మానేసిన వారు పదో తరగతి ఇంటర్ విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని అన్నారు. ఈ నెల 10 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బండకాడి అంజయ్య గౌడుకు విశిష్ట పురస్కారం

నవతెలంగాణ-తొగుట : తెలుగు సాహిత్య కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షు లు చిక్కా రామదాసు డెబ్బై అయిదు సంవత్సరాల అమృతోత్సవాలు ఆదివారం రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వసలహాదారు కే.వి.రమణాచా ర్యులు హాజరయ్యారు.ఇందులో భాగంగా సిద్ది పేట జిల్లా తొగుట మండలం వేంకటరావు పేట గ్రామానికి చెందిన సహజకవి,అష్టావధాని బండ కాడి అంజయ్య గౌడును విశిష్ట పురస్కారంతో ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వసలహా దారు కే.వి. రమణాచార్యులు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేదికపై బైసా దేవదాసు, దోరవేటి చెన్న య్య, ఈటెల సమ్మయ్య తదితరులు ఉన్నారు.



మూడు కిలోల కణతి విజయవంతంగా తొలగింపు





నవ తెలంగాణ-దుబ్బాక

కాలికి కణతితో బాధ పడుతూ దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో చేరికైన ఓ మహిళకు 3 కిలోల కణతిని వైద్యులు విజయవంతంగా తొలగించారు. సూపరిండెంట్ డా. హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దుబ్బాక మండల పరిధిలోని ఎనగుర్తి గ్రామానికి చెందిన కోతి ఎల్లవ్వ (55) గత కొంతకాలంగా తన కుడి కాలికి కణతి తో బాధపడుతున్నారు.మూడ్రోజుల కిందట దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరికైనా ఆమెకు అన్ని పరీక్షలు నిర్వహించారు. సోమవారం డా.హేమరాజ్ సింగ్, డాక్టర్లు ఫణి,రాఘవేంద్ర, సాయిరాం, సునంద బృందం ఆ మహిళ కాలికి పెరిగిన 3 కిలోల కణతిని శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్ మాట్లాడుతూ, దుబ్బాక, పరిసర ప్రాంతాల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులని ఆశ్రయించకుండా దుబ్బాకలోని ప్రభుత్వా సుపత్రికి రావాలన్నారు.ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా మెరుగైన చికిత్సను అందిస్తున్నామన్నారు.ఆసుపత్రి సిబ్బంది,ఆరోగ్యశ్రీ శ్రీహరి, పలువురున్నారు.